

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 27, ఏప్రిల్, 2023 | 16 పేజీలు



# మెలిక మాటల్లో మతలబేమిటో..?

**పోటిలోలేమంటూనే అదిష్టానం అదేశిస్తే సై అంటున్న నేతలు**

**అయోమయంలో పార్టీ శ్రేణులు**

ప్రభాతవార్తప్రతినిధి, మహబూబాబాద్: రాజకీయ నాయకుల మనస్సులో ఒకటి ఉంటుంది పైకి మరోటి మాట్లాడుతారు. సరిగ్గా ఇదే పరిస్థితి డోర్నకల్ మహబూబాబాద్ నియోజకవర్గంలోని అధికార పార్టీలో కన్పిస్తుంది. ఎన్నికలు సమీపిస్తుండటంతో ఇంకా వేగం పుంజుకుంది. పోటి చెయ్యాలని వందకు వందశాతం ఉంది కాని అదిష్టానంపై నెట్టి తమ అభిప్రాయంను చెబుతున్నారు. డోర్నకల్ నియోజకవర్గంలో రెడ్యా, సత్యవతిరాథోడ్ మధ్య సీటు లొల్లి కొనసాగుతూనే ఉంది.

2 లో..



## వడగండ్ల వానతో దెబ్బతిన్నపంటలను పరిశీలించిన కలెక్టర్



8లో..

రఘునాథపల్లి, ప్రభాతవార్త : మండలంలోని మంగల్‌బండ తండాలో గత రెండుమూడు రోజులుగా కురిసిన అకాల వడగండ్ల వర్షానికి దెబ్బతిన పంటను బుధవారం జనగామ జిల్లా కలెక్టర్

## పోటీపడి విధులు నిర్వహించాలి

జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్



2లో..






## ఎన్నికల కమీషన్ నిబంధనలు పకడ్బందీగా పాటించాలి

జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య



16లో..

## రెడ్యాకు వయస్సు పెరుగుతున్న కొద్ది జ్ఞానం నశిస్తున్నది

రెడ్యాపై విరుచుకుపడిన బెల్లయ్యనాయక్



16లో..










# వికలాంగుల సమస్యలపై ప్రత్యేక దృష్టిసారించాలి



జిల్లా కలెక్టర్ కె.శశాంక

**మహబూబాబాద్, ఏప్రిల్26, ప్రభాతవార్త**

వికలాంగుల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి వారి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. బుధవారం ఐడిఓసి సమావేశ మందిరంలో వికలాంగుల సమస్యలపై ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్లు అభిలాషఅభినవ్, ఏం.డేవిడ్‌లతో కలిసి నిర్వహించి ధరకాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా తొర్రూరు మండలానికి చెందిన మురళి 2017,2018 సంవత్సరంలో రెండుసార్లు యాక్సిడెంట్ జరుగగా ఎడమకాలు ఆపరేషన్ చేయగా అది విఫలమైనందున సదరం క్యాంపులో 63శాతంతో రెండు సంవత్సరాలకు సదరం సర్టిఫికెట్ ఇవ్వడం జరిగిందని మరల రెన్యూవల్ కోసం ధరకాస్తు చేసుకుంటే తిరస్కరించారని తనపై ఆధారపడ్డ బార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారని సర్టిఫికెట్ రెన్యూవల్ చేసి న్యాయం చేయాలని కోరారు. బయ్యారం మండలం ఇర్సులాపురం గ్రామానికి చెందిన రామగిరి శ్రీను పుట్టుకతోనే రెండు కాళ్లకు పోలియో వచ్చిందని డిగ్రీ చదివానని ఎదైన తాత్కాలికంగా ఉపాధి కల్పించి ఆదుకోవాలని కోరారు. ప్రజావాణిలో మొత్తం 71ధరఖాస్తులు వచ్చాయని వివిధ శాఖల అధికారులకు పరిష్కారానికి కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణిలో అధికారులు, వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

# పోటీపడి విదులు నిర్వహించాలి

## జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్



**మహబూబాబాద్, ఏప్రిల్26, ప్రభాతవార్త**

పోలీస్ అధికారులు, సిబ్బంది పోటీపడి విదులు నిర్వహించి రివార్డులు, అవార్డులు పొందాలని జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్ అన్నారు. బుధవారం మార్చి నెలలో విదినిర్వహణలో ప్రతిభకనబర్చిన పోలీస్ అధికారులకు, సిబ్బందికి ప్రొత్సహకాలు అందజేశారు. ఈ సందర్బంగా ఎస్పి మాట్లాడుతూ.. ప్రతిభ కనబర్చిన సిబ్బందిని, అధికారులను గుర్తించి ప్రతినెల ప్రొత్సహకంగా రివార్డులు, అవార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు ప్రజల కోసం అంకితభావంతో విదులు నిర్వహించి ఎల్లప్పుడు ప్రజలకు సేవలు అందించి వారికి అందుబాటులో ఉండాలని సూచించారు. కష్టపడి అంకితభావంతో విదులు నిర్వహించే వారికి డిపార్ట్మెంట్‌లో కచ్చితంగా గుర్తింపు ఉంటుందని తెలిపారు. టిఎస్ కాప్ ఆధారంగా వారియొక్క పనితనాన్ని బట్టి పూర్తి పారదర్శకంగా రివార్డులు, అవార్డులు అందజేయడం జరుగుతుందన్నారు.

# మెలిక మాటల్లో మతలబేమిటో..?

(మొదటి పేజీ తరువాయి..)

దోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఆత్మీయసమ్మేళనం పేరుతో ఏర్పాటు చేసిన సభల్లో తనను ఓడించడానికి కుట్రలు చేస్తున్నారని బిఆర్ఎస్‌లోనే ఉంటూ అక్రమంగా లక్షలు సంపాదించిన ఆ డబ్బుతోనే తన ఓటమికి ప్రయత్నాలు చేస్తున్నారని తీవ్రమైన అరోపణలు పరోక్షంగా సత్యవతిపైననే చేశాడు అనేది కాదనలేనిది. అమె ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఒక్క బోరుపంపుకూడా వెయ్యించలేదని నేరుగానే విమర్శలు చేసిన విషయం విదితమే. అయితే మరిపెడలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో జరిగిన సభలో మంత్రులు ఎర్రబెల్లి సత్యవతి పాల్గొన్నారు అసభలో మంత్రి సత్యవతి రెడ్యానాయక్ గెలుపుకోసం కృషిచేస్తానని చెప్పింది. కాని వారం తిరగక ముందే ఇదే మంత్రి తాను దోర్నకల్ నుండి పోటి చేస్తానని చెప్పడంతో వీర మాటల్లో ఎంత నిజం ఉందో అర్థం చేసుకోవచ్చు. అయితే రెడ్యా మాత్రం నేరుగానే బిఆర్ఎస్‌లోనే ఉంటూ నాకు వ్యతిరేకంగా ఉండి నన్ను ఓడించడానికి కంకణం కట్టుకున్నారని ఏలాంటి దాపరికం లేకుండా కుండబద్దలు కొట్టినట్లుచెప్పాడు.సత్యవతి రాథోడ్ మాత్రం తనను పోటి చెయ్యమని కెసిఆర్ అదేశిస్తే మాత్రం తాను పోటి చేసేది దోర్నకల్ నియోజకవర్గం నుండే తప్ప మరోచోటుకు అవకాశం లేదని మంత్రి కూడా బహిరంగంగానే ప్రకటించిన విషయం విదితమే.మాటలకు అచరణకు సబందంలేకుండా మాట్లాడుతున్నారు .దోర్నకల్ నియోజకవర్గంలో రెడ్యా సత్యవతి రాథోడ్ వర్గాలు శబరి గోదారి లాగా విడిపోయే కన్పిస్తారు ఎంత దూరం పోయినా కలువరు . రెడ్యా సమావేశాలకు సత్యవతివర్గం కన్పించదు అట్లనే సత్యవతి ఏర్పాటు చేసిన సమావేశాలకు రెడ్యావర్గం అటువైపుగా కూడ రారు.ఇద్దరు ఒకే పార్టీలో ఉన్నా ఇద్దరి మధ్య వచ్చగడివేస్తేభగ్గుమంటుంది. ఈ విషయం జనంకు తెలుసు అదిష్టానంకు కూడా తెలుసు ఇందులో దాపరికం లేదు.చెప్పకపోయినా దోర్నకల్ సీటుకోసం ఎమ్మెల్యేరెడ్యానాయక్ మంత్రిసత్యవతిరాథోడ్‌లు తమ ప్రయత్నాలును ముమ్మరం చేస్తున్నారు అమెరకు పావులు కదుపుతే మరోవైపు ఒకరిపై ఒకరి అరోపణలు చేస్తూ మరల పైకి అదిష్టానం పై నెడుతున్నారు.ఇక మహబూబాబాద్ నియోజక వర్గంలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్ యంపి కవితల మద్యఈ సీటు కోసం పోటి పడుతున్నారు. ఈ నియోజకవర్గంకు ప్రాతినిద్యం వహిస్తున్న శంకర్ నాయక్ ఈ సీటు తిరిగి కెసిఆర్ నాకే కెటాయిస్తాడని గంపెడు ఆశతో ఉండటమేగాక ఆత్మీయసమ్మేళకం కార్యక్రమాలలో బిజిబిజిగానే ఉన్నాడు.కాని ఇదే సీటుపై కవిత తీవ్రంగానే ప్రయత్నం చేస్తుందనేది జనం నుండి వస్తున్నది. ఈ నియోజకవర్గంలో కవిత శంకర్ నాయక్ మద్దతుదారులు విడిపోయి ఉన్నారు అనేక సందర్బాలలో ఒకరిపై ఒకరు తీవ్రస్థాయిలో అరోపణలు పోలీస్‌కేసులవరకు కూడా వెళ్లిన సంగతి తెలిసిందే ఇప్పటికి ఎమ్మెల్యేకార్యక్రమాలకు కవితను పెద్దగా అహ్వానించరు కార్యక్రమాలు వేరువేరుగానే కొనసాగిస్తారు. రెండు గ్రూపులు ఉన్నవిషయం విదితమే.రెండు రోజుల క్రితం మానుకోటలో జరిగిన ఆత్మీయ సమ్మేళనం సభలో మంత్రి,అదేవిదంగా యంపిలు మాట్లాడుతూ ఎవ్వరి సీటును కోరడం లేదని తిరిగి వారే పోటిచేస్తారని చెబుతూనే అదిష్టానం అదేశిస్తే పోటి చేస్తామని స్పష్టంగా చెప్పారు. అంటే తాము పోటికి సిద్దంగా ఉన్నామని సంకేతాలు ఇవ్వడంతోపాటు తాము కూడా తమ ప్రయత్నాలను కొనసాగిస్తున్నామనే విషయంనే కూడా చెప్పకనే చెప్పారు.సిట్టింగ్‌ల సీట్లకు ఎసరు పెట్టి అదిష్టానం పేరుతో దోర్నకల్‌లోమంత్రి సత్యవతిరాథోడ్ మహబూబాబాద్‌లోయంపి కవితలు తమ వంతు ప్రయత్నాలను తీవ్రం చేశారనే ప్రచారం కన్పిస్తుంది. కలిసికట్టుగానే పనిచేద్దామని చెబుతున్న నేతలు వర్గాలుగా ఎందుకు విడిపోయి ఉన్నారోఅనే విషయం కూడా ప్రజలకు చెప్పాల్సి ఉంటుంది.మనస్సులో పోటిచెయ్యాలని ఉన్నా బైటికి మాత్రం కెసిఆర్ పేరుతో మెలికపెట్టి మాట్లాడుతున్న నేతలతీరును ప్రజలు గమనిస్తూనే ఉన్నారు.

## వాతావరణ మార్పులతో..

# రైతుల గుండెల్లో గుబులు

## మార్కెట్లో ధాన్యం నిలువలు

## కానరాని ధాన్యం కొనుగోలు కేంద్రాలు

## వెంటనే చేపట్టాలని రైతుల డిమాండ్

**చిట్యాల, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

మండలంలో గత నాలుగు రోజులుగా వాతావరణం మెత్తబడి స్వల్పపాటి వడగండ్ల వర్షాలు కురుస్తున్నాయి. దీంతో రైతుల గుండెల్లో గుబులు రేగుతున్నాయి. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన యాసంగి వరి పంటలు కోసి ధాన్యాన్ని మార్కెట్‌కు తరలించి కొనుగోలు కేంద్రాల కోసం ఎదురుచూస్తున్నారు. కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి, ఉత్పత్తులను కొనుగోలు చేయాలని ప్రభుత్వం ఆదేశించినప్పటికీ ఇప్పటి వరకు ఒక్క కొనుగోలు కేంద్రం సైతం ప్రారంభ: కాకనోవడం విమర్శలకు తావిస్తుంది. వివరాల్లోకి వెళితే..మండలంలో 6250ఎకరాల్లో వరి ధాన్యాన్ని రైతులు సాగు చేసినట్లు అధికారులు తెలిపారు. ఎకరాకు సుమారుగా 25క్వింటాళ్ల దిగుబడి ఉంటుందని పేర్కొన్నారు. 25శాతం మంది రైతులు తమ ధాన్యం ఉత్పత్తులను కోసి దాన్ని కేంద్రాలలో ఆరబోశారు. అయితే గత నాలుగు రోజులుగా వాతావరణంలో వస్తున్న మార్పుల కారణంగా రైతులు ధాన్యాన్ని కుప్పలు పోసి ఆరబోస్తూ నాన తంటాలు పడుతున్నారు. అందుబాటులో టార్పిన్ కవర్లు అందుబాటులో లేకపోవడంతో రైతులు మరింత ఆందోళనకు గురౌతున్నారు. ప్రతి సీజన్‌లో తమకు ఇలాంటి కష్టాలు పరిపాటిగా మారాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలకు తడిసిన ధాన్యాన్ని అధికారులు కొనుగోలు చేయకుండా నిరాకరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి, కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి దాని ఉత్పత్తులను ఎలాంటి షరతులు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు మూసాపురి రవీందర్, ఆదిరెడ్డి, రవీందర్, నరసింహ రాములు, బొల్లి లింగయ్య, అల్లం రవీందర్, ఆకుల వెంకటస్వామి, ఒర్సు రవి, నాగరాజు, అల్లం తిరుపతి, రామ్‌రెడ్డి, చిలుముల శ్రీనివాస్ తదితరులు డిమాండ్ చేస్తున్నారు.

## అకాల వర్షాలతో

# అన్నదాతలకు అపార నష్టం

## రైతన్నలను ఆదుకునే నాధుడే కరువు

## వర్షాలతో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన బిజెపి శ్రేణులు

## ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్

**రేగొండ, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

గత నాలుగు రోజులుగా వీస్తున్న గాలులు అకాల వర్షాలతో మొక్కజొన్న వరి పంట వందల ఎకరాలలో నేలపై పడి అన్నదాతలకు అపార నష్టం వాటిల్లింది. దీంతో తమకు జరిగిన నష్టాన్ని ఎవరికి చెప్పుకోవాలో తెలియక అన్నదాతను ఆందోళన వ్యక్తం చేస్తున్న సంఘటన రేగొండ మండలంలోని పలు గ్రామాలలో చోటుచేసుకుంది. ఇప్పటి వరకు సంబంధిత శాఖ అధికారులు ప్రజాప్రతినిధులు తమ నష్టపోయిన పంటలపై కన్నెత్తైనా చూడకపోవడం పట్ల అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈనేపధ్యంలో మండలంలోని పలు గ్రామాలలో బిజెపి శ్రేణులు పంట నష్టపోయిన ప్రాంతాలను సందర్శించి రైతులకు ధైర్యం చెప్పారు. బిజెపి మండల అధ్యక్షుడు దాసరి తిరుపతి రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు పొలుసాని తిరుపతి రావు మాట్లాడారు. అన్నదాతలు నష్టపోయి కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయిన పంటకు సంబంధించిన విషయంలో స్పందించకపోవడం శోచనీయమన్నారు. నష్టపోయిన రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలని, లేని పక్షంలో రైతులతో కలిసి బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కాంతల సర్వోత్తమ్ రెడ్డి, పెండ్యాల రాజు, దాసరి అనిల్, పల్లవైన రాజు, యువరాజు, మల్లయ్య, నరేందర్, మల్లేష్, పంట నష్టపోయిన రైతులు తదితరులు ఉన్నారు.



# అర్హులందరికీ గొర్రెల పంపిణీ..

## మండల స్పెషల్ ఆఫీసర్ శైలజ

**చిట్యాల, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ గొర్రెలు, మేకలను అర్హులందరికీ అందించడం జరుగుతుందని మండల స్పెషల్ ఆఫీసర్ శైలజ, జిల్లా పశు వైద్యాధికారి రంగారావు అన్నారు. మండలకేంద్రంలోని రైతువేదికలో ఎంపిడిఓ రామయ్య అధ్యక్షతన గొల్ల కురుములకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా మండల స్పెషల్ ఆఫీసర్ శైలజ, జిల్లా పశు వైద్యాధికారి రంగారావు హాజరై మాట్లాడారు. అర్హులైన గొల్ల కురుములు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ గొర్రెల కోసం డిడిలతో పాటు ఆధార్, కులం, బ్యాంక్ అకౌంటు, నామిని వివరాలను మండల పశు వైద్యాధికారికి అందించాలని తెలిపారు. గ్రామ పంచాయతీల తీర్మానాలతో కార్యాయలంలో అందించి, గొర్రెల యూనిట్లను పొందాలని సూచించారు. సమావేశంలో మండల ప్రజాప్రతినిధులు, గొల్ల కురుమలు పాల్గొన్నారు.

# మూడు ఇసుక ట్రాక్టర్‌ల పట్టివేత

## ముగ్గురిపై కేసు నమోదు

**చిట్యాల, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

మండలంలోని కాల్వపల్లి మానేరు వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు సిఐ వేణుచందర్, ఎస్ఐ కృష్ణ ప్రసాద్‌లు తెలిపారు. గిద్ద ముత్తారం గ్రామానికి చెందిన బూక్య రాజు, బాయ్ రమణ కుమార్, అందుకుతండకు చెందిన హట్కార్ రాజేష్‌లు ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు చెప్పారు. చైన్‌పాక గ్రామ శివారు వద్ద తనిఖీలు చేస్తుండగా మూడు ఇసుక ట్రాక్టర్‌లను పట్టుకొని ట్రాక్టర్‌లను అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. ముగ్గురిపై కేసు నమోదు చేశామని సిఐ వేణు చందర్, ఎస్ఐ కృష్ణ ప్రసాద్‌లు తెలిపారు. దాడుల్లో కానిస్టేబుళ్ల సిద్ధార్థ, లాల్‌సింగ్ పాల్గొన్నారు.

# విద్యుద్ఘాతానికి గురైన వర్కర్

**గూడూరు, ఏ ప్రిల్ 26, ప్రభాతవార్త**

విదు యత్ పోల్పై పనిచేస్తూ విదు యద్ఘాతానికి గురై విదు యత్ వర్కర్ తీవ్రంగా గాయపడిన సంఘటన మండలంలోని అప్ప రాజుపల్లి గ్రామంలో బుధవారం జరిగింది. రెండు రోజులు సంభ వించిన గాలివానకు అప్ప రాజుపల్లి గ్రామంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడడంతో బుధ వారం విదు యత్‌శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో పునరుద్ధరణ పనులు చేపట్టారు. లైన్లపై ఎల్‌సి తీసుకొని పనులు చేస్తున్న క్రమంలో గ్రామానికి చెందిన విద్యుత్ వర్కర్ (అన్‌మ్యాన్డ్ వర్కర్) వాంకుడోతు అనిల్ పని చేస్తున్న చోట లైన్‌పై ఒక్కసారిగా విద్యుత్ సరఫరా రావడంతో ఆయన విద్యుద్ఘాతానికి గురై గాయపడ్డాడు. వెంటనే



అతడిని తొలుత మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించి ఆ తర్వాత మెరుగైన చికిత్స కోసం వరంగల్ తరలించినట్లు తెలిసింది. విద్యుత్ సిబ్బంది మధ్య మిస్ కమ్యునికేషన్ కారణంగానే ఈ విద్యుద్ఘాతం సంఘటన సంభవించినట్లు చెప్పుకుంటున్నారు. బ్రేక్ డౌన్ పనులు అటెండ్ చేసిన సందర్భంలో ఈ సంఘటన చోటు చేసుకుందని, అనిల్‌కు వైద్య చికిత్స అందిస్తున్నారని ఎఇ ప్రణీత్ తెలిపారు.

## కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



**నెక్కొండ, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

మండలంలోని తోపనపల్లి గ్రామంలో స్పార్క్‌కుంగ్‌పు అకాడమీ ఇన్స్ట్రక్టర్ గడ్డల రాజు ఆధ్వర్యంలో 22 మంది బాలికలకు విశ్వ జ్యోతి ప్రాథమికోన్నత పాఠశాలలో ఎల్లో బెల్ట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహ్మద్‌పకీర్‌మియా, ఎంపిటిసి అపర్ణ రవీందర్‌రావు, ఉపసర్పంచ్ బండారు సమ్మయ్య, విశ్వజ్యోతి స్కూల్ హెచ్‌ఎం బండారు మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



**నల్లబెల్లి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

గత వారం రోజులుగా వీస్తున్న గాలులు, కురుస్తున్న వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఎంసిపిఐయు మండల కార్యదర్శి దామ సాంబయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుదవారం స్థానిక తహసీల్దార్ దూలం మంజులకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రకృతి వైపరిత్యాల వల్ల నష్టపోయిన మొక్కజొన్న, మిర్చి, వరి, మామిడి తోటల రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామాలలో ఇటీవల ఇండ్లు కూలిపోవడం జరిగిందని ఆ బాధితులకు వెంటనే డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఆదుకోవాలన్నారు. పంటను బట్టి బాదిత రైతులకు ఎకరానికి 50వేల రూపాయల నష్టపరిహారాన్ని అందించి అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు. గతంలో జరిగిన పంట నష్టానికి పూర్తి స్థాయిలో అన్నదాతలకు పరిహారం అందలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం బాధిత రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని లేని పక్షంలో ఎంసిపిఐయు ఆధ్వర్యంలో రైతులకు అండగా నిరంతరం ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. వీరి వెంట సహాయ కార్యదర్శి మార్త నాగరాజు, కొమురయ్య, రాజశేఖర్, బోల్ల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామి పనులను వినియోగించుకోవాలి



**నల్లబెల్లి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

మహాత్మగాంధీ జాగీయ గ్రామీణ ఉపాధిహామి పనులను వినియోగించుకొని అదనపు ఆధాయం పొందాలని మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్ పేర్కొన్నారు. బుదవారం మండలంలోని బుచ్చిరెడ్డిపల్లి గ్రామం సమీపంలో ఉన్న చెరువులో జరుగుతున్న ఉపాధిహామి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడారు. నిర్ణీత కొలత ప్రకారం పని త్వరితగతిన పూర్తి చేసి తగు వేతనం పొందాలని వారికి అవగాహన కల్పించారు. పనులు జరిగే ప్రాంతంలో కనీస అవసరాలకు సంబందించిన మంచినీరు ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు ప్రథమిక చికిత్స కిట్లను అందుబాటులో ఉంచి నీడను ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. వీరి వెంట పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, ఉపాధిహామి సిబ్బంది కూలీలు తదితరులు పాల్గొన్నారు.


## పాలకుర్తిలో కాంగ్రెస్‌పార్టీ జెండా ఎగురవేయాలి



**పాలకుర్తి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :**

రాబోయే ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీఅభ్యర్థి గెలుపుకోసం అందరు కృషి చేయాలని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఈర్ల కొమురయ్య పిలుపునిచ్చారు. బుధవారం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ బలోపేతం కోసం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపక సత్యనారాయణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కొమురయ్య హాజరై మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో బలమైన ఎమ్మెల్యే నాయకుడిని పంపిస్తానని, పాలకుర్తి గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని నియోజకవర్గంలో ప్రజల కార్యకర్తల సమస్యలను టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకవెళ్తామని ఆయనహామీ ఇచ్చారు. కేంద్రంలోని బీజేపీ పార్టీని రాష్ట్రంలోని బీఆర్‌ఎస్ పార్టీని బొందపెట్టాలన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, నల్ల శ్రీరాములు, హమ్యానాయక్, మండలపార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, పెద్ది కృష్ణమూరినత, ధరావత్ సురేష్‌నాయక్, జక్కుల రాంరెడ్డి, మాచర్ల ప్రభాకర్, ముద్దసాని సురేష్, ఆయా మండలాలకు చెందిన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు



## కుక్కల దాడిలో గొర్రెపిల్లలు మృతి



**బచ్చన్నపేట, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :**

కుక్కల దాడిలో గొర్రెపిల్లలు మృతిచెందిన సంఘటన మండలంలోని కొన్నె గ్రామంలో చోటుచేసుకుంది. కొన్నె గ్రామానికిచెందిన చీర కొమురయ్యకు చెందిన గొర్రెల మందపై అర్ధరాత్రి ఊరకుక్కలు దాడిచేయగా నాలుగు గొర్రె పిల్లలు మరణించగా ఐదు గొర్రెలకు గాయాలుఅయ్యాయి. ఇలా వరుసగా కుక్కలు గొర్రెపిల్లలు, మేకల మందలపై దాడులు చేస్తున్నా అధికారులు, ప్రజాప్రతినిధుతు ఊరకుక్కలను పట్టించుకోవడం లేదని బాధితులు ఆరోపిస్తున్నారు.

## పిడుగుపాటుకు పాడిగేదె మృతి

**బచ్చన్నపేట, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :**



మండలంలోని బసిరెడ్డిపల్లిలో మంగళవారం రాత్రి అకాలవర్షంతో పిడుగుపడి పాడిగేదే మృతిచెందింది. మండలంలోని బసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన దూసరి బలమ్మ తన పాడిగేదెలను మంగళవారం సాయంత్రం వ్యవసాయ బావి సమీపంలోని ఓ చెట్టుకు కట్టేసి వెళ్లారు. ఐతే అదేరోజు రాత్రి పిడుగుపడడంతో పాడిగేదె అక్కడికక్కడే మృతిచెందింది. మృతిచెందిన పాడిగేదె విలువ సుమారు లక్షరూపాయలు ఉంటుందని బాధిత రైతు ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం తగిన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

## గుండెపోటుతో సోషల్‌వెల్ఫేర్ ఉద్యోగి మృతి

**మరిపెడ, ఏప్రిల్26, ప్రభాతవార్త**



మండలంలోని తండ ధర్మారం గ్రామానికి చెందిన సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల ఉపాద్యాయుడు గుగులోతు ధర్మనాయక్(45) గుండెపోటుతో మంగళవారం రాత్రి ఎంజిఎంలో మృతిచెందాడు. సిద్దపేట జిల్లా చేర్యాల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఉపాద్యాయునిగా పనిచేస్తున్న ఆయన గత కొంతకాలంగా అనారోగ్యానికి గురయ్యారు. సిద్దిపేటలో గతంలో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందగా ఆయనకు మరోసారి మంగళవారం గుండెపోటుతో మృతిచెందినట్లు తెలిపారు. కాగా మృతునికి బార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతదేహాన్ని ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు, మాజి ఎంపిపి జి.వెంకన్న, గ్రామ సర్పంచ్ లక్ష్మిలక్‌పతి, మాజి ఎంపిటిసి బాబునాయక్‌లు సందర్శించి నివాళులు అర్పించారు.

# కాటారం వార్త

## ఎల్ఓసి అందజేసిన పుట్ట శ్రీహర్ష

*మల్హర్‌రావు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త*



మండలంలోని దుబ్బపేట గ్రామానికి చెందిన అజ్మీరా సమ్మయ్య నాయక్ ఇటవీల అనారోగ్యంతో నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ సిఎం సహాయం కొరకు మంథని నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధూకర్‌కు తెలుపగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం రూ.2,50,000 ఎల్ఓసిని బుధవారం జడ్పీ ఛైర్మన్ పుట్ట మధూకర్ తనయుడు పుట్ట శ్రీహర్ష బాధిత కుటుంబానికి అందజేశారు.

## సిఎం సహాయ నిధి నిరుపేదలకు భరోసా

*మల్హర్‌రావు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త*



బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎడ్లపల్లి గ్రామానికి చెందిన పలువురికి బిఆర్ఎస్ మండల నాయకులు బుధవారం అందజేశారు. దుబాసి శ్రీకాంత్‌కు రూ.13,000, బోగే దుర్గ రూ.15,000లను అదంజేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కుంభ: రాఘవరెడ్డి, మడంల నాయకులు వాల యాదగిరి రావు, గ్రామ కమిటీ అధ్యక్షులు పంతకాని వెంకట్ రాజు, సోషల్ మీడియా మండల ఇంచార్జ్ అక్కినవేని సుమన్, వార్డు సభ్యులు తోట స్వరూప-రమేష్, అక్కినవేని రాధ-శ్రీనివాస్, గ్రామ యూత్ అధ్యక్షుడు తోకల సమ్మయ్య, నాయకులు పంతకాని సురేష్, చెన్నవేని తిరుపతి, ఇండ్ల మహేందర్, శివ సారయ్య, మంథని బుచ్చయ్య, కొంతం తిరుపతి, లావుడియా రవి, కుక్కల రాజబాపు పాల్గొన్నారు.

## గాలివాన భీభత్సానికి నేలకొరిగిన వరి పంటలు

**-పంటలు పరిశీలించిన అధికారులు**

**-అయోమయంలో రైతన్న**

*గణపురం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త*

మండలంలో గత రెండు రోజులుగా సాయంత్రం కురుస్తున్నటువంటి గాలివాన భీభత్సానికి వరి పంటలు నేలకొరిగాయి. రైతులు మూడు నెలలు కష్టపడి శ్రమించి పండించిన పంటు చేతికొచ్చిన సమయానికి గాలివాన భీభత్సానికి వరిపంట నేలకొరిగి వడ్ల గింజలు రాలిపోయి మొలకెత్తుతున్నాయి. కురుస్తున్న వర్షాలకు పంటలు దెబ్బతిన్నప్పటికీ అధికారులు పంటలు పరిశీలించడానికి మాత్రం ఎవరు రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికార పార్టీ నాయకులు రైతుల సమస్యలను పరిష్కరించకుండా ప్లీనరీల సంబరాలలో ఇరమైపోయారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కష్టపడి పంటలు పండించిన రైతన్న సమస్యలను పరిష్కరించి నష్టపోయిన రైతులను గుర్తించి వారికి ఆర్థిక సహాయాన్ని అందజేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.



## టికెట్ల గొడవలపై ఉన్న శ్రద్ధ రైతుల పట్ల లేకపోవడం బాధాకరం

**-కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య**

**-వరిధాన్య కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి**



*కాటారం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త*

మండలంలో వరిధాన్యాన్ని కోసి రైతులు కళ్లాల్లో ఆరబోసుకొని 20రోజులు అవుతున్న ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడం బాధాకరమని కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య అన్నారు. రైతులను రాజు చేస్తానంటున్న బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోకపోవడంతో అకాల వర్షాలకు వరి ధాన్యం దెబ్బతిని, పంట తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉంటే అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, జిల్లా యంత్రాంగం స్పందించకపోవడం బాధాకరమన్నారు. బుధవారం మండలంలోని రేగులగూడెం, ధన్వాడ కళ్లాలలో రైతులు ఆరబోసుకున్న వరి ధాన్యాన్ని పరిశీలించారు. నష్టపోయిన రైతులు దిగాలుగా ప్రభుత్వం కొనాలని ఎదురుచూస్తున్న, ఇద్దరు జడ్పీ ఛైర్మన్‌లు, మార్కెట్ కమిటీ ఛైర్‌ఫర్సన్, సింగిల్ విండో ఛైర్మన్, జిల్లా అధికార యంత్రాంగం ఇప్పటి వరకు కళ్లాల వైపు కన్నెత్తి చూసిన పాపాన పోలేదన్నారు. ఆత్మీయ సమ్మేళనాలు పార్టీ ఆవిర్భావ వేడుకలు టికెట్ల గొడవలపై ఉన్న శ్రద్ధ, రైతుల పట్ల లేకపోడం వారి నిబద్ధతకు నిదర్శనం అని అన్నారు. అధిక వర్షాలతో, బ్యారేజీ బ్యాక్ వాటర్‌తో అంతంత మాత్రమే పంట రాగ, ప్రస్తుతం అమ్ముకోవాలంటే కళ్లాలలో ఆరబోసి ఎదురుచూసే పరిస్థితి నెలకొందన్నారు. జాయింట్ కలెక్టర్ సివిల్ సప్లై అధికారులు మార్కెటింగ్ శాఖ, అధికారులు అయినా వెంటనే స్పందించి ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి మిల్లర్లతో, లారీ యజమాన్యాలతో కో-ఆర్డినేషన్ సమావేశాన్ని ఏర్పాటు చేసి వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కళ్లాలను సందర్శించిన వారిలో శంకరాంపల్లి సర్పంచ్ అంగజాల అశోక్ కుమార్, మాజీ సర్పంచ్‌లు నవీన్ రావు, వంశవర్ధన్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అశోక్, కొమురయ్య, సాయి, నారాయణ, సాగర్, రైతులు ఉన్నారు.

## గాలి వానలకు అన్నదాత ఆక్రందన

**-నేల వాలిన వరి పంట**

**-కలవరమవుతున్న అన్నదాతలు**

*మహాముత్తారం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త*

ఆరుగాలం కష్టపడి పంట చేతికొచ్చే సమయానికి ప్రకృతి వికృత రూపం దాల్చడంతో అన్నదాత ఆక్రందన చెందుతున్నాడు. మడంలంలో గత రెండు రోజులుగా సాయంకాలం వేళల్లో గాలివానలు రావడంతో చేతికందొచ్చిన వరిపంట నేలవాలి రైతులను కలవరపెడుతుంది. మండల వ్యాప్తంగా వేసిన వరిపంట పొలాలు నేలరాలి పోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిర్చి కళ్లాల్లో నీటమునిగి పోయి కొంతమేర నష్టం వాటిల్లిందని రైతులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం వెంటనే పంట నష్టాన్ని గుర్తించి అధికారులతో సర్వే నిర్వహించి నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందించాలని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు గడ్డం రాజబాపు గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు ప్రకటించారు.



## అంగన్‌వాడీల్లో రికార్డులను క్రమంగా నిర్వహించాలి

**-యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్**

**-కొత్తపల్లిలో అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ**

*కాటారం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త*



అంగన్‌వాడీ కేంద్రాలలో రికార్డులను క్రమంగా నిర్వహించాలని కాటారం యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని కొత్తపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని యంపిడిఓ తనిఖీ చేశారు. ఈసందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలోని రికార్డులను, సౌకర్యాలను, పిల్లల శాతాన్ని, పౌష్టికాహారం అందిస్తున్న విధానాన్ని, పాఠ్యంశాల భోధన తదితర వాటిని క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం యంపిడిఓ మాట్లాడుతూ...మెనూ ప్రకారం భోజనం, కోడి గ్రుడ్లు, పాలు, బాలామృతం మొదలగు పౌష్టికాహరాన్ని అందించాలని, సిలబస్ ప్రకారం పిల్లలకు పాఠాలు బోధించడంతో పాటు ఆట పాటలతో ఆడించాలని తెలిపారు. వారితో పాటు పంచాయతీ కార్యదర్శి జ్యోష్ణ, అంగన్‌వాడీ టీచర్, ఆయా పాల్గొన్నారు.

## గొర్రెల పెంపకదారులకు అవగాహన సదస్సు

*గణపురం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త*



మండలకేంద్రంలోని రైతువేదిక భవనంలో రెండో విడత గొర్రెల పెంపకదారుల సంఘం సభ్యులకు మండల పశు వైద్యాధిఆకరి డాక్టర్ ఎం శ్రీకాంత్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈకార్యక్రమానికి డిర్డీఓ పురుషోత్తం హజరై మాట్లాడారు. రెండో విడత గొర్రెల పెంపకదారుల సభ్యులు 4370రూపాయలు చెల్లిస్తే త్వరలో ప్రభుత్వం 20గొర్రెలు ఒక పొట్టేలును అందజేస్తుందని తెలిపారు. లబ్ధిదారులు కులం, ఆధార్‌కార్డు, బ్యాంక్ పాస్‌బుక్ ఎవరైనా లబ్ధిదారులు మరణిస్తే నామిని ఆధార్ కార్డు, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ గ్రామ పంచాయతీ కార్యదర్శులకు అందజేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిపి కావాటి రజిత, ఎంపడిఓ డాక్టర్ అరుంధతి, వైస్ ఎంపిపి విడిదినేని అశోక్, ఎంపిటీసీ మోటపోతుల శివశంకర్, చెల్పూర్ పశువైద్యాధికారి డాక్టర్ పవన్ కుమార్ రెడ్డి, గొర్రెల పెంపకదారుల అభ్యర్థులు పాల్గొన్నారు.

**రేగొండలో :** రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంపై అవగాహన సదస్సును మండల పరిషత్ కార్యాలయంలె ఎంపిపి పున్నం లక్ష్మీ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా మండల ప్రత్యేకాధికారి సామ్యేల్ పాల్గొని మాట్లాడారు. గ్రామాలలో గొర్రెలను తీసుకునేటువంటి లబ్ధిదారులను సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు కలిసి గ్రామం తీర్మాణం చేసి అందించాలన్నారు. అదేవిధంగా ప్రతి లబ్ధిదారుడు రూ.43750వ్యక్తిగతంగా చెల్లించినచో వారికి 131250సబ్సిడీతో 21గొర్రెలను ప్రభుత్వం నుండి ఇప్పించడం జరుగుతుందని సూచించారు. లబ్ధిదారులకు కావలసినటువంటి పత్రాలు ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, బ్యాంకు పాస్ బుక్, నామిని ఆధార్‌కార్డు పశు వైద్యాధికారికి సమర్పించి ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. యంపిడిఓ జి.సురేందర్ గౌడ్, మైత్రి వెటర్నరీ జిల్లా డాక్టర్ శ్రీదేవి, అసిస్టెంట్ డైరెక్టర్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

**- జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య**

రాయపర్తి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. బుదవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆధ్వర్యంలో ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపిపి జినుగు అనిమిరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తాము పండించిన పంటను దళారులను నమ్మి నష్టపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని అమ్మాలని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధరను పొందడమే కాకుండా నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలోనే డబ్బులు జమవుతాయని అన్నారు. రైతులు యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ



చేశారు. ఈ సందర్భంగా పెన్షన్ తీసుకుంటున్న లబ్ధిదారులను పెన్షన్ అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అడీషనల్ కలెక్టర్ శ్రీవాత్స వకోట, డీఆర్డీవోపిడి సంపత్‌రావు, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నరసింహానాయక్, రైతుబంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, తహసీల్దార్ కుసుమ సత్యనారాయణ, ఎంపిడివో జి.కిషన్, మండల వ్యవసాయా అధికారి గుమ్మడి వీరభద్రం, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, సర్పంచ్ గారే నర్సయ్య, జిల్లా నాయకురాలు వనజరాణి, ఎంపిటిసి ఐత రామచందర్, మార్కెట్ కమిటి డైరెక్టర్ ఎండి ఉస్మాన్, నయీమ్, ముద్రబోయిన సుధాకర్, చందు మల్లేష్‌యాదవ్, సంకినేని ఎల్లస్వామి, ఐకేపి నిర్వాహకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ విద్యార్థులకు పరీక్ష ఫీజుల్లో మినహాయింపు ఇవ్వాలి

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :



కాకతీయ యూనివర్శిటీ ఇయర్‌వైస్ డిగ్రీ విద్యార్థులకు బ్యాక్‌లాగ్స్ పూర్తి చేసుకోవడానికి గతనెల అవకాశం ఇచ్చారు. ప్రాసెసింగ్ ఫీజు 3వేలు, ఒక్కో సబ్జెక్టుకు రూ. 4వేలు ఫీజును యూనివర్శిటీ అధికారులు నిర్ణయించారు. కాగా, వికలాంగ దివ్యాంగ విద్యార్థులు కూడా ఫీజు చెల్లిస్తుండడంతో వారి మీద అధిక భారం పడుతుందని యూనివర్శిటీ బీఎస్ఎఫ్ అధ్యక్షులు కళ్లెపల్లి ప్రశాంత్ యూనివర్శిటీ రిజిస్ట్రార్ దృష్టికి తీసుకవెళ్లి వినతిపత్రం అందచేశారు. దీనిపై రిజిస్ట్రార్ సానుకూలంగా స్పందించి వికలాంగ విద్యార్థులకు సంబంధించిన ఫీజు మినహాయింపు ఇస్తామని హామీ ఇచ్చారు. వినతిపత్రం అందచేసిన వారిలో తెలంగాణ సామాజిక ప్రజాస్వామ్య విద్యార్థిసంఘం రాష్ట్ర కన్వీనర్ అరపల్లి క్రాంతి కిరణ్, కేయూ బీఎస్ఎఫ్ వైస్‌ప్రెసిడెంట్ తుమ్మల రాకేష్‌రాజు, వంశీ,వినయ్ పాల్గొన్నారు.

## కుట్టు శిక్షణతో మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

**- ఎంపిపి జినుగు అనిమిరెడ్డి**

రాయపర్తి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

కుట్టు శిక్షణతో మహిళలు ఆర్థికంగా అభిశృద్ధి చెందాలని ఎంపిపి జినుగు అనిమిరెడ్డి అన్నారు. బుదవారం మండలంలోని కొత్తూరు, సన్నూరు గ్రామాలలో సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణ శిబిరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు స్వయం సమృద్ధిగా ఎదగాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ద్యేయమని అన్నారు. వమిళలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నర్సింహనాయక్, రైతుబంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, పిఎసిఎస్ చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ పరిశీలకురాలు పంజా కల్పన, సర్పంచ్‌లు, కందికట్ల స్వామి, నలమాస సారయ్య ఎంపిటిసిలు కందికట్ల రాధమ్మ, రాజయ్య, భూక్య గోవింద్‌నాయక్, మాందాటి సుదర్శన్‌రెడ్డి, సుభాష్, డీపీఎం భవాని, ఎపిఎం అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## పోటీ ప్రపంచంలో ప్రతిభ ఉంటేనే ఉద్యోగం..!

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :



ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతిభ ఉన్న విద్యార్థులకే ఉద్యోగ అవకాశాలు దక్కుతాయని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య అన్నారు. బుధవారం కళాశాలలో మేనేజ్మెంట్ విభాగంలో "మ్యాజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్" కంపెనీ ఆధ్వర్యంలో ఎంకాం(కామర్స్) విద్యార్థులకు నిర్వహించిన ఉద్యోగమేళ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రస్తుతం పోటీ ప్రపంచంలో ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం బాగాపెరిగిపోయిందని, ఇందుకు అనుగుణంగా విద్యార్థులు ఎదగాలని, పోటీతత్వాన్ని తట్టుకోవాలంటే ప్రతిభను కనబరచాలని, ప్రతిభ లేని విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నాయని వీటిని సద్వినియోగం చేసుకోవడంలో విద్యార్థులు మెరుగైన పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎంబీఏ భాగం అధిపతి డాక్టర్ కనకయ్య మాట్లాడుతూ కామర్స్ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఐతే కంప్యూటర్, ఇతరత్ర పరిజ్ఞానం తప్పనిసరిగా ఉండాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ప్లేస్మెంట్ మేనేజర్ రాఘవకుమార్, విక్రమ్ ప్రణయ్, 200మంది విద్యార్థులు ఉద్యోగమేళలో పాల్గొన్నారు.

## హ్యాండ్ బాల్ శిక్షణ శిభిరాన్ని సందర్శించిన ఆర్‌సిఓ

కాటారం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త



స్వర్కిల్ సమ్మర్ హ్యాండ్ బాల్ కోచింగ్ క్యాంపును 22నుండి మే 6వరకు గురుకుల కళశాలలో నిర్వహిస్తున్నారు. ఇంటులో భాగంగా బుధవారం మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి రీజినల్ కో-ఆర్డినేటర్ ఏ.రాజ్యలక్ష్మీ, కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య కోచింగ్ క్యాంపును సందర్శించారు. క్రీడాకారులు ఉనత్న స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళశాల ప్రిన్సిపాల్ హరిగొప్పుల రాజేందర్, హ్యాండ్ బాల్ కోచింగ్ క్యాంపు ఇంచార్జ్ టి,వెంకటేషం, వైస్ ప్రిన్సిపాల్ సిరిసిల్ల శ్రీనివాస్, వార్డెన్ రాకేష్, కోచ్‌లు ప్రవీణ్ కుమార్, వెంకటేష్, సుమన్, సతీష్, పీడి మంతెన శ్రీనివాస్ పాల్గొన్నారు.




## 27న పూలే అంబేద్కర్ జన జాతరను జయప్రదం చేయండి

పర్వతగిరి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త



మహాత్మజ్యోతిరావుపూలే డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని సామాజిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఏప్రిల్ 27న సాయంత్రం 4గంటల నుండి రాత్రి వరకు రంగసాయిపేట గావిచర్ల క్రాస్‌రోడ్డులో లక్ష్మి కన్వేన్షన్ హాల్‌లో నిర్వహించనున్న పూలే అంబేద్కర్ జన జాతర కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కేవిపిఎస్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు పొడేటి దయాకర్ పిలుపునిచ్చారు. పర్వతగిరి మండల కేంద్రంలో ప్రజా సంఘాల ముఖ్య నాయకులు సమావేశం దయాకర్ మాట్లాడుతూ పూలే అంబేద్కర్ జన జాతర కార్యక్రమం సామాజిక వృత్తి ప్రజా సంఘాలైన కేవిపిఎస్ జాతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కెవిపిఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్‌బాబు, రాష్ట్ర నాయకులు మేదావులు, యువజన మహిళలు కవులు, కళాకారులు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మాదాసి యాకుబ్, సిఐటియు మండల కన్వీనర్ జిల్లా రమేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వరాష్ట్ర పాదయాత్ర ముగింపు సభను విజయవంతం చేయాలి

**- డీఎస్పి మండల అధ్యక్షుడు గారి వెంకటస్వామి**

రాయపర్తి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలోని మూడు కోట్ల మంది ప్రజల ఎస్సీ, ఎస్టీ, బీసీ స్వరాజ్య స్థాపన కొరకు దళిత శక్తి ప్రోగ్రామం వ్యవస్థాపక అధ్యక్షుడు డా.విశారధన్ మహారాజ్ చేపట్టిన పదివేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర ముగింపు సభను విజయవంతం చేయాలని డీఎస్పి మండల అధ్యక్షుడు గారె వెంకటస్వామి కోరారు. బుదవారం మండల కేంద్రంలోని బస్టాండు ఆవరణంలో స్వరాజ్య పాయదాత్ర ముగింపు పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం మార్చి 15 2022న కల్వకుర్తిలో ప్రారంభమై రాష్ట్రంలోని 33వ జిల్లాలు 300 మండలాలు 3000 గ్రామాల గుండా ప్రయాణించి ఈ నెల 30న హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో యాత్ర ముగుస్తుందని అన్నారు. ఈ ముగింపు సభకు డీఎస్పి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఎస్పి వరంగల్ జిల్లా కోశాధికారి రోడ్డ మురళీకృష్ణమహారాజ్, వర్ధన్నపేట మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల ప్రశాంత్‌మహరాజ్, మండల డీఎస్పి కార్యదర్శి కొత్తూరు మల్లేష్, మహరాజ్, మండల కోశాధికారి గారే ప్రవీణ్‌మహారాజ్, ఐత రాకేషన, ఐత రాజు, లాలు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రాన్ని దోచుకున్న కేసిఆర్ కుటుంబం

**అభివృద్ధిని 70 ఏండ్ల వెనక్కి నెట్టిన ప్రభుత్వం**
**మాజీ ఎమ్మెల్యే దొంతి**

**నల్లబెల్లి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

నాలుగున్నర కోట్ల ప్రజలు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడాలని కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ చేస్తామని గొప్పలు చెప్పిన ముఖ్యమంత్రి కేసిఆర్ రాష్ట్ర సంపదను తన కుటుంబానికి దోచిపెట్టాడని ఎఐసిసి సభ్యుడు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నారక్కపేట గ్రామంలో మంగళవారం జరిగిన చేయి చేయి కలుపుదాం, అను పాదయాత్రను నారక్కపేటలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న దొంతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్, బిఆర్ఎస్ ప్రభుత్వంతో ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి జరగడం పక్కన పెడితే 70 ఏండ్ల వెనక్కి వెళ్లిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు స్ఫూర్తిదాయకంగా నర్సంపేట నియోజకవర్గంలో నిర్వహిస్తున్న చేయి చేయి కలుపుదాం దేశాన్ని రాష్ట్రాన్ని కాపాడుకుందాం అనే నినాదాంతో కొనసాగుతున్న ఈ యాత్రకు ప్రజలు ఘనంగా స్వాగతం పలుకుతున్నారని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ అధికారంలోకి రాగానే దళితులకు మూడు ఎకరాల భూ పంపిణి చేస్తానని ఇప్పటి వరకు గుంట సైతం పంపిణి చేయకపోవడం సిగ్గు చేటన్నారు. గత ప్రభుత్వాలు ఇచ్చిన భూమిని ధరణి పేరుతో లబ్ధిదారుల నుండి లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. భూములను లాక్కొని దొరలకు అప్పగించే కార్యక్రమం నిర్వహిస్తున్న కేసిఆర్ ఇప్పటి వరకు ఇచ్చిన ఒక్క హామిని సైతం అమలుపర్చకపోవడం శోచనీయమన్నారు. డబ్బా ఇండ్లు వద్ద డబుల్‌బెడ్‌రూమ్‌లు ముద్దు అని గొప్పలు చెప్పిన కేసిఆర్ ఇప్పటి వరకు ఏ ఒక్క ప్రాంతంలో సైతం డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించి అర్హులైన లబ్ధిదారులకు ఇవ్వలేదని ఆయన దుయ్యబట్టారు. ఇంటికో ఉద్యోగం ఇస్తానని నమ్మబలికి అధికారంలోకి రాగానే తన కుటుంబ సభ్యులకు కొలువులు ఇచ్చాడే తప్పా ఒక్క నోటిఫికేషన్ సైతం ఇవ్వలేదన్నారు. పేపర్ లీకేజి చేసి ఉజ్వల భవిష్యత్తు ఉన్న విద్యార్థుల జీవితాలతో చలగాటం ఆడుతున్నాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు మాయమాటలు చెప్పి రాష్ట్రాన్ని దోచుకున్నదే కాక యావత్ భారత దేశంలో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని తీసుకొస్తానని చెప్పి దేశాన్ని దోచుకునే ప్రయత్నం కేసిఆర్ కుటుంబం చేస్తుందన్నారు. రాభోయే రోజుల్లో అటు దేశంలో ఇటు రాష్ట్రంలో



ఇందిరమ్మ రాజ్యం రావడం ఖాయమని అధికారంలోకి రాగానే పేదలకు ఇండ్లు కట్టుకోవడానికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేయడంతో పాటు ఏక కాలంలో రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫి అమలు చేస్తామన్నారు. గ్యాస్ సిలెండర్‌ను 500 రూపాయలకే పంపిణి చేసి కూలీలకు కూలీ బంద్ పథకాన్ని అమలు చేసి సంవత్సరానికి 12వేల రూపాయలు వారి బ్యాంకు ఖాతాల్లో అమలు చేస్తామన్నారు. అమ్మహస్తం పథకం ద్వారా పునరుద్ధరణ చేసి రేషన్ దుకాణాల ద్వారా 9 రకాల నిత్యవసర వస్తువులను అందిస్తామని ఆయన హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ఉపసర్పంచ్ రమేష్, శోభన్, రాజసాహెబ్, గ్రామ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంకల్పానికి అధికారుల తూట్లు

**నర్సంపేట, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

సరైన రైతులకు అందని పరిహారం అధికారులతో వాగ్వివాదానికి దిగిన అన్నదాతలు పోలీసుల జోక్యంతో శాంతించిన రైతులు గత సంవత్సరం జనవరిలో జరిగిన ప్రకృతి భీభత్సంతో నష్టపోయిన రైతులకు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కృషితో మొక్కజొన్న, మిర్చి రైతులకు వ్యవసాయశాఖ ఉద్యానవన శాఖ ద్వారా ఇన్‌పుట్ సబ్సిడీ పేరుతో నష్టపరిహారం అందించేందుకు ప్రభుత్వం చెక్కుల రూపేనా అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేసి కొన్ని చోట్ల చెక్కులను అన్నదాతలకు అందజేసింది. ఈ నేపథ్యంలో కొంత మంది సంబందిత అధికారుల నిర్లక్ష్యంతో అసలైన బాదిత రైతులకు చెక్కు అందకపోవడంతో ఇలాంటి మంచి సంకల్పానికి శ్రీకారం చుట్టిన ప్రభుత్వానికి అధికారులు తూట్లు పొడిచినట్లుగా జరిగిందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నెల 13న నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి నష్టపోయిన రైతులకు చెక్కుల రూపేనా పరిహారం అందించే కార్యక్రమాన్ని నల్లబెల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రారంభించారు. అనంతరం గ్రామాల వారిగా పంట నష్టపోయిన రైతులకు చెక్కులు ఇచ్చే



కార్యక్రమం సంబందిత వ్యవసాయ శాఖాధికారులు, పంచాయతీ కార్యదర్శులు కొనసాగిస్తుండగా అసలు విషయం బట్టబయలైంది. కొన్ని చోట్ల గుంట భూమి లేని వారికి సైతం పంట నష్టం చెక్కులు రావడం ఆశ్చర్యానికి గురి చేసింది. మరికొన్ని చోట్ల అసలైన బాదిత రైతులకు నష్టపరిహారం చెక్కులు రాకపోవడంతో ఆ భాదిత రైతులు హవాక్కయ్యారు. ఇదిలా ఉండగా బుదవారం మండలంలోని లెంకాలపల్లి గ్రామంలో పంట నష్టం చెక్కులు పంచుతున్న సంబందిత వ్యవసాయాశాఖాధికారులు, పంచాయతి కార్యదర్శితో బాదిత రైతులు వాగ్వివాదానికి దిగి వెంటనే తమకు నష్టపరిహారాన్ని అందించాలని ఆందోళనకు దిగడంతో ఘర్షణ వాతావరణం నెలకొంది. తమకు సంబందించిన పంట నష్టాన్ని ఆనాడే అంచనా వేసిన వ్యవసాయాధికారులు నివేదికలను ఎందుకు పంపించలేదని నిలదీశారు. అసలైన రైతులకు ఎందుకు చెక్కులు రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని రైతులతో మాట్లాడి అన్నదాతలను శాంతింప చేశారు. అనంతరం బాదిత అన్నదాతలు మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో తమకు రావాల్సిన నష్టపరిహారం ప్రభుత్వం నుండి అందలేదని వెంటనే సంబందిత శాఖ అధికారులను సస్పెండ్ చేయడంతో పాటు తమకు నష్టపరిహారాం అందేలా చూడాలని అన్నదాతలు ప్రభుత్వాన్ని కోరారు. కొన్ని చోట్ల అసలే వ్యవసాయ భూమి లేకున్నా పరిహారం చెక్కులు ఇలా వచ్చాయి. నష్టపోయిన రైతులకు ఎందుకు పరిహారం చెక్కులు రాలేదు అనే ప్రశ్నకు సమాదానం రాకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని పలువురు పేర్కొన్నారు. ఇందులో అధికారులు నిర్లక్ష్యమా రాజకీయ నాయకుల ప్రమేయమా అని అన్నదాతలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబందిత శాఖా ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు ఈ సమస్యను త్వరితగతిన పరిష్కరించి అసలైనా నష్టపోయినా రైతులకు పరిహారం అందేలా చూడాలని అన్నదాతలు కోరుతున్నారు.

# తడిచిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి



**నల్లబెల్లి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

ఇటీవల వీచిన గాలులతో పాటు అకాల వర్షాలతో నేలపై పడిపోయిన వరి, మొక్కజొన్న పంటతో తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వామే కొనుగోలు చేయాలని ఎంసిపిఐ మండల కార్యదర్శి దామ సాంబయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుదవారం మండలంలోని హర్షనపల్లి శివారులో అకాల వర్షాలతో పాడైన వరి, మొక్కజొన్న పంట క్షేత్రాలను ఎంసిపిఐయు ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా నష్టపోయిన పంటలను పరిశీలించిన అనంతరం తడిచిన వరి ధాన్యాన్ని చివరి గింజ వరకు ఎలాంటి శరతులు లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో మొక్కజొన్న రైతులను సైతం అన్ని విధాలుగా ఆదుకోవాలని సంబందిత అధికారులు వెంటనే నష్టపోయిన పంటను సందర్శించి రైతులకు నష్టపరిహారం అందేవిధంగా చూడాలన్నారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. వీరి వెంట సహాయ కార్యదర్శి మార్త నాగరాజు, బొల్ల సుదర్శన్, రైతులు కొమురయ్య, బైగాని రవి, నర్సయ్య, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.




## నిరుపేదలకు అండగా తెలంగాణ ప్రభుత్వం

**- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**



**నర్సంపేట, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

నర్సంపేట నియోజకవర్గంలో వైద్యం చేయించుకునే ఆర్థిక స్థోమత లేని ఎంతోమంది నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరంలా మారింది. హైదరాబాద్, వరంగల్ జిల్లా నర్సంపేట ప్రాంతంలోని ఏ ప్రయివేటు ఆసుపత్రిలోనైన ఆరోగ్యశ్రీ పథకం కింద వర్తించని అనేక రోగాలుకు సీఎం రిలీఫ్‌ఫండ్ అండ్ ఎల్‌ఓసీ ద్వారా వైద్యం చేయించుకొని ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం పొందవచ్చు. తెల్లరేషన్ కార్డు లేదా ఫుడ్ సెక్యూరిటీ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు సీఎం రిలీఫ్‌ఫండ్‌కి దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. నేడు నర్సంపేట నియోజకవర్గానికి చెందిన 70మంది లబ్ధిదారులకు రూ. 19లక్షల 52 వేల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను నేడు క్యాంపు కార్యాలయంలో పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నిన్నటి నర్సంపేట పట్టణంలో జరిగిన నియోజకవర్గ ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చేసిన పార్టీ శ్రేణులకు ప్రజాప్రతినిదులు పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ఎంపిపిలు, జడ్పిటిసిలు, మండల పార్టీ అధ్యక్షులు ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, సర్పంచ్ ఆర్‌ఎస్‌ఎస్ కన్వీనర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కొమురంభీమ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**నర్సంపేట, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**



నర్సంపేట పట్టణం పాకాల రోడ్డు జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన ఆదివాసీల పోరాటయోధుడు. తెలంగాణ ప్రజా పోరాటాలకు దిక్సూచి. విప్లవ చైతన్యాలకు నిలువెత్తు నిదర్శనం గోండుబిడ్డ ఆరాధ్యదైవం ఆదివాసీల ఆత్మగౌరవ ప్రతీక. కొమురంభీమ్ విగ్రహాన్ని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్ చైర్‌పర్సన్, గుంటి రజిని కిషన్, స్థానిక కౌన్సిలర్స్, పట్టణ ప్రముఖులు, ఆదివాసీ నాయకులు గొంది నాగేశ్వరరావు, ఈసం స్వామి, పొదెం రాణి, వాసం కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నాల్గవ అంగన్వాడీ కేంద్రంలో యాన్యూవల్ డే

**నర్సంపేట, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

నర్సంపేట ప్రాజెక్టు పరిధిలోని నర్సంపేట నాల్గవ అంగన్వాడీ కేంద్రంలో యాన్యువల్ డే సెలబ్రేషన్ నిర్వహించారు. విద్యా సంవత్సరం పూర్తియిన సందర్భంగా బుదవారం పిల్లలు, తల్లిదండ్రులతో ఎఎల్‌ఎంఎస్‌సీ కమిటీ సమావేశం ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి మున్సిపల్ కౌన్సిలర్ ఏఎల్‌ఎంఎస్‌సీ కమిటి చైర్మన్ రుద్ర మల్లీశ్వరి అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఎస్‌ఎల్‌ఎఫ్ అధ్యక్షురాలు వాసం కరుణ, మున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలు నాయిని సునీత, మాజీ వార్డు మెంబర్లు ఎఎల్‌ఎంఎస్సీ సభ్యురాలు తక్కళ్లపెల్లి ఉమా, సభ్యులు ఎలకంటి జయ, అంగన్వాడీ టీచర్స్ నల్లా భారతి, ఎండి. గౌసియా, ఆయా సునీత, ఆశ రాజమణి, కొత్తపెల్లి తేజస్విని, అలీమ, రాబియా, సాబీరా, తహరీం, అనూష, పవిత్ర, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

# తడిసి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనాలి

-తెలంగాణ రైతుసంఘం మండల కార్యదర్శి సామ చంద్రారెడ్డి

గోవిందరావుపేట ప్రభాతవార్త: తడిసి రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వమే ఖరీదు చేయాలని తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి సామ చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని అకాల వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను ధాన్యం రాశులను తెలంగాణ రైతు సంఘం సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ.. గత పది రోజులుగా ధాన్యం కోసి రైతులు ఆరబోసి కొనుగోలు కేంద్రాల కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడం ఏంటని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారం భించి తడిసి రంగు మారిన ధాన్యాన్ని ఖరీదు చేసి రైతులకు ఊరట కల్పించాలని అన్నారు. వర్షాలు ఇంకా ఉన్నాయన్న వాతావరణ శాఖ ప్రకటనలతో ధాన్యం కోసం ఆరబోసిన రైతాంగానికి ధాన్యం తడవకుండా ఉండే విధంగా టర్పాలిన్లు కవర్లు అందించాలని అన్నారు. అదేవిధంగా గతంలో అకాల వర్షాలతో పంట నష్టం పోతే వ్యవసాయ అధికారులు ఉదాసీనంగా వ్యవహరించి సర్వేను సరిగా నిర్వహించలేదని అన్నారు. ఇప్పటికీ పంట నష్టం కలుగుతున్నందున ప్రభుత్వం



వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మళ్లీ సర్వే నిర్వహించి రైతులకు న్యాయం జరిగే విధంగా నివేదికలు పంపాలని అన్నారు. తెలంగాణ రైతు సంఘం పరిశీలనలో మండల అధ్యక్షులు గుండు రామస్వామి, కాపు కోటేశ్వరరావు, గుండు లెనిన్, కడారి నాగరాజు, రైతులు పొన్నం మల్లయ్య, కూన వెంకన్న, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంగన్వాడీ సెంటర్లలో ఈసీసీ ఈ డే



గోవిందరావుపేట ప్రభాతవార్త: గోవిందరావుపేట అంగన్వాడీ ఒకటవ కేంద్రంలో పసర, దుంపలగూడెం అంగన్వాడీ సెంటర్లలో బుధవారం ఈసీసీ ఈ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాని ఉద్దేశించి సిడిపిఓ మల్లేశ్వరి మాట్లాడుతూ.. ఎర్లీ చైల్డ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ డే గురించి పిల్లల తల్లులకు అవగాహన కనిపించారు. పిల్లల అభివృద్ధి కార్డ్, మూడు నెలలకు ఒకసారి పిల్లల సామర్థ్యాలను పుస్తకంలో నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. సంవత్సరమునకు మూడుసార్లు నైపుణ్యాలను పరిశీలించి వారికి స్టావర్లను ఇవ్వడం జరుగుతుందని ఆమె అన్నారు. గోవిందరావుపేట ఐసిడిఎస్ సెక్టారన సూపర్వైజర్ టి.అనంతలక్ష్మి, గ్రామసర్పంచ్ లక్ష్మి జోగానాయక్, అంగన్వాడీ టీచర్ ఎం.జయలక్ష్మి, ఆయాలు పాల్గొన్నారు. అనంతరం అభ్యుదయ కాలనీ పసర సెంటర్లో ఐసీడీఎస్ సూపర్వైజర్ కళావతి ఆధ్వర్యంలో ఎర్లీ చైల్డ్ కేర్ ఎడ్యుకేషన్ కార్యక్రమాన్ని పిల్లలకు తల్లులకు వివరించి తెలిపారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ కళావతి మాట్లాడుతూ.. విద్యతోపాటు ఆటపాటల వలన పిల్లల్లో శారీరక ఎదుగుదల అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఏడబ్ల్యూటీ సరిత ఆయా కొమర్మ పాల్గొన్నారు. అదేవిధంగా పసర నాలుగు సెంటర్లో ఏడబ్ల్యూటీ టీ.పద్మారాణి, ఏడబ్ల్యూహెచ్ రాజ్యాం ఆధ్వర్యంలో ఈసీసీ ఈ డేను నిర్వహించారు. మండలంలోని దుంపలగూడెం ఒకటవ సెంటర్లో ఏడబ్ల్యూటీ చింత ఆధ్వర్యంలో స్కూల్ డే ప్రోగ్రాంను సర్పంచ్ భూక్య వాణి, వైస్ ఎంపీపీ సూది రెడ్డి స్వప్న లక్ష్మారెడ్డిలు హాజరు కాగా పిల్లలు, బాలింతలు, తల్లులు అందరికీ అవగాహన కల్పించారు. మూడు నుండి ఐదు సంవత్సరాల పిల్లలకు అసెస్మెంట్ కార్డులు, ఏడు నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లలకు ప్రీ స్కూల్ ప్రోగ్రామ్ నిర్వహించారు.

# పలువురిని పరామర్శించిన గోవింద్ నాయక్

ములుగు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త : వెంకటాపూర్ మండలం కేశవాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు గుడికందుల కుమార్, శ్రీనివాస్‌ల తండ్రి గుడికందుల కృష్ణయ్య ఇటీవల మరణించగా ఆయన దశదిన కర్మకు బీఆర్ఎస్ నాయకులు హాజరై చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను వారు పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, ఎంపీటీసీ తొగరు అశోక్, గ్రామపార్టీ అధ్యక్షులు అన్న రవి, యువజన విభాగం నాయకులు గోవింద్ రాజ్ కుమార్, జనగాం మొగిలి, సిద్ధవేరు మొగిలి,



మరాఠీ సాంబయ్య, ఒరుగంటి కుమార స్వామి, నేరేళ్ల శంకర్, కునూర్ మహేష్ గౌడ్, పల్లా రఘు తదితరులు పాల్గొన్నారు. అలాగే ములుగు మండలంలోని ఇంచర్ల పీఏసీఎస్ వైస్ చైర్మన్ సంగిరెడ్డి సాంబయ్య కూతురు జంగాలపల్లి గ్రామానికి చెందిన దేవునూరి కృష్ణవేణి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. అలాగే జంగాల పల్లి గ్రామానికి చెందిన ఆలేటి రమేష్ కిడ్నీ సంబంధిత వ్యాధితో మరణించారు. విషయం తెలుసుకున్న గోవింద్ నాయక్ గ్రామానికి చేరుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సాను భూతిని వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలో గోవింద్ నాయక్‌తో పాటు గ్రామ సర్పంచ్ మసరగాని అనిత రాణి వినయ్ కుమార్, అధికార ప్రతినిధి ముదుతన పల్లి మోహన్, ఉప సర్పంచ్ గుండా మొగిలి, మాజీ సర్పంచ్ శ్రీధర్, గ్రామ పార్టీ అధ్యక్షులు చిట్టి బాబు, వాసు సేఠ్, మోహన్ రెడ్డి, రావిచెట్టు బుచ్చయ్య, భీమగాని ఆనంద్, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలి

టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ దేవా నాయక్

ములుగు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త : ఏజెన్సీ గ్రామాల్లో పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని టిడిపి ములుగు నియోజకవర్గ ఇంచార్జీ దేవా నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత కొంత కాలంగా ఏజెన్సీలో ఉన్న అన్ని వర్గాల ప్రజలకు పోడు భూములకు హక్కు పత్రాలు ఇస్తామని చెప్పి ఇంత వరకు ఇవ్వలేదని ఆయన తెలిపారు. 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం అన్ని వర్గాలకు ఆ చట్టం కల్పించాలని అన్నారు. నియోజకవర్గం పరిధిలో ఇండ్లు లేని నిరుపేద ప్రజలు వేలాది మంది ఉన్నారని, వారికి ఇంటి స్థలాలు, డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. స్వర్గీయ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ఆయన హయాంలో అన్ని వర్గాల ప్రజలకు ఇంటి స్థలాలు, ఇండ్లు ఇవ్వడం జరిగిందని అన్నారు.



రాష్ట్ర ప్రభుత్వం పేదలను పట్టించుకోకుండా కార్పోరేట్ శక్తులను పెంచి పోషిస్తుందని తెలిపారు. పేద ప్రజలకు ఇంటి స్థలాలు, డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలని, పోడు భూములు సాగు చేసుకుంటున్న పోడు రైతులకు పట్టాలివ్వాలని లేనట్లయితే తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో దశల వారిగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఆయన తెలిపారు.

## ములుగు వార్త

### ఎస్పీని కలిసిన నూతన డీఎస్పీ



ములుగు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త : నూతనంగా ములుగు డీఎస్పీగా విధుల్లో చేరిన నాలువాల రవీందర్ బుధవారం ఎస్పీ గౌస్ ఆలంను ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వ కంగా కలిశారు. గతంలో ఇంటెలిజెన్స్ విభాగంలో డీఎస్పీగా పనిచేసిన ఆయన బదిలీపై ములుగు డీఎస్పీగా నియామకమయ్యారు.

### జిల్లా వాట్సాప్ గ్రూపుల నుండి ఎగ్జిట్ అయిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులు



వెంకటాపూర్(రామప్ప) ప్రభాతవార్త: ఏప్రిల్ 28 నుండి నిరవధిక సమ్మెకు వెళుతున్నందున స్థానిక ఎస్ఐకి వెంకటాపూర్ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమాచారం అందించారు. సమ్మెకు వెళుతున్న కారణాలు తెలుపుతూ మండల ప్రజా పరిషత్ అధికారి ఎంపీడీఓకి జూనియర్ పంచాయతీ కార్యదర్శులు వినతి పత్రం అందించారు. బుధవారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలో గ్రామపంచాయతీలో పనిచేస్తున్న 17 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నోటిఫికేషన్ ప్రకారం మూడు సంవత్సరాలు జీవో నెంబర్ 26 ప్రకారం ఒక సంవత్సర కాలం పూర్తి కావడంతో ఉద్యోగ భద్రత కల్పిస్తూ, రెగ్యులర్ చేయాలనే నినాదంతో సమ్మె చేయాలని రాష్ట్ర సంఘం టీపీఎస్ఎఫ్, ములుగు జిల్లా జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం పిలుపుమేరకు ఏప్రిల్ 28 నుండి నిరవధిక సమ్మెకు వెళుతున్నందున ఎస్సైకి సమ్మె చేయుటకు అనుమతి ఇచ్చుట గురించి విజ్ఞాపన పత్రం అందజేయడం జరిగింది. మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారికి సమ్మెకు వెళ్ళుటకు గత కారణాలు తెలుపుతూ.. ఎంపీడీఓ ఆవరణ ముందు ప్రహారీ గోడ పక్కన ముందు నిరసన తెలియజేయుటకు ఎంపీడీఓ కి విజ్ఞాప పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల, జిల్లా అధికారిక వాట్సాప్ గ్రూపులలో రాష్ట్ర సంఘం పిలుపు మేరకు జిల్లాలో పనిచేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఒకే సమయంలో ఉదయం 9:30 ఎగ్జిట్ కావడం జరిగిందని తెలియజేశారు.

### వరి పొలాలను పరిశీలించిన ఏడీ శ్రీపాల్


వెంకటాపూర్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త : ఇటీవల కురిసిన అకాల వర్షాలకు వెంకటాపూర్ గ్రామంలో దెబ్బతిన్న పంట పొలాలను ఏఓ కళ్యాణి ఆధ్వర్యంలో ములుగు డివిజన్ వ్యవసాయ సంచాలకులు కె. శ్రీపాల్ బుధవారం పరిశీలించారు. పంట



నష్టపోయిన రైతుల వివరాలను సేకరించి నమోదు చేయాలని ఆయన ఏఈఓ లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా కమిటీ సభ్యులు కూరేళ్ల రామాచారి, రైతు బంధు సమితి కో ఆర్డినేటర్ బి. సమ్మయ్య, నాయకులు చంటి భద్రయ్య, రెడ్డి శంకర్, రైతులు పాల్గొన్నారు.

# తెల్లకాగితాలపై ప్రజలతో సంతకాల సేకరణ

## పాలకవర్గం అండతో రెచ్చిపోతున్న పంచాయతీ సిబ్బంది.. ప్రశ్నించిన ప్రజలపై జులుం







**ములుగు రూరల్, ప్రభాతవార్త :**
ములుగు మండలం బండారుపల్లి గ్రామంలో పాలకవర్గం తీరు ఆశ్చర్యకరంగాను, మేము పంచాయతీ పాలకవర్గ పెద్దలం గ్రామంలో మేము ఏది చెబితే అది వినాలి, ఏం చేస్తే అది చూడాలి అంతా మా ఇష్టం మీరంతా మా బానిసలు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. వారి చెప్పిందే వేదంలా గ్రామంలో ఏది చేయాలన్న అది మా ఇష్టప్రకారమే చేస్తాం ప్రతీది గ్రామ ప్రజలకు తెలియాల్సిన అవసరం లేదని, చెప్పాల్సిన అవసరం అంతకన్నా మాకు లేదు అన్నట్లుగా పాలకవర్గం వారు ఖాళీ తెల్ల కాగితాలు తీసుకుపోయి గ్రామ ప్రజలతో బలవంతంగా సంతకాలు పెట్టిస్తుండగా ఏమిటిది ఎందుకు ఇలా వైట్ పేపర్‌పై సంతకాలు పెట్టిస్తున్నారని కొంతమంది పంచాయతీ సిబ్బందిని నిలదీస్తుండగా వారు ఒకదానికొకటి పొంతన లేని సమాధానాలు చెబుతూ మాకేమీ తెలియదు .. మా సర్పంచ్ పాలకవర్గం మాకు ఈ తెల్ల కాగితాలు ఇచ్చి ప్రజలతో సంతకాలు సేకరించుకు రండి అని పంపితే వచ్చాం, కాబట్టే ఈ తెల్ల కాగితాలు ఇచ్చి ప్రజలతో సంతకాలు సేకరించుకు రండి అని పంపితేనే వచ్చాం .. కాబట్టి మీరు సంతకం పెట్టండి లేదంటే లేదు అంటూ వారు చెప్పిందే మేము చేస్తున్నామని ప్రజలతో బలవంతంగా సంతకాలు సేకరిస్తున్నారు. కొంతమంది పాలకవర్గ పక్షానికి భయపడి సంతకాలు పెడుతుండగా, మరికొంతమంది ఎదురు తిరిగి ప్రశ్నిస్తున్నారు. అసలు ఈ తెల్ల కాగితంపై సంతకాలు ఎవరైనా పెడతారా అని, కొంతమంది పాలకవర్గ పనితీరును విమర్శన సైతం చేస్తున్నారు. ఏదైనా తెల్ల కాగితంపై సంతకం పెట్టాలంటే దేనికి సంతకం పెట్టిస్తున్నాం, ప్రజల నుండి ప్రజల కొరకా ...? గ్రామం కొరకా ... అన్న విషయం రాసి దానికి క్రింత సంతకాలు తీసుకోవాలి. అది అయినా ప్రజల ఇష్టానుసారం పెట్టేవారు పెడతారు. సంతకం ఇష్టం లేని వారు పెట్టరు. మెజార్టీ ప్రకారం చేయాలని కానీ అది ఏమీ పొంతన లేకుండా వారి ఇష్టనుసారంగా గ్రామంలో సంతకాలు సేకరిస్తున్న తీరు ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఈ విషయంపై వెంటనే పంచాయతీ ఉన్నతాధికారులు స్పందించి పాలకవర్గంపై చర్యలు తీసుకుని ప్రజలకు సహకరించాల్సిందిగా పలువురు గ్రామస్తులు కోరుకుంటున్నారు.

సంతకాల సేకరణలకు వచ్చిన పంచాయతీ సిబ్బంది మాత్రం ప్రజలతో సర్పంచ్, వార్డు మెంబర్, మాకు తెల్లకాగితంపై సంతకాలు తీసుకుని రమ్మన్నాడని, రామాలయం గుడి నిర్మాణం కొరకు కొంత స్థలాన్ని ఆక్రమించుకొనుటకు అని ప్రజలకు సిబ్బంది చెప్పిన నేపథ్యంలో కార్యదర్శిని ప్రభాతవార్త వివరణ కోరగా రామాలయం నిర్మాణ భూమి కొరకు కొంత స్థలం కావాలని, ప్రజలు నుండి సంతకాలు సేకరిస్తున్నారని ఆ భూమి కోర్టు గొడవల్లో ఉంది అని తెలిపారు. ఈ విషయంపై పంచాయతీ పాలకవర్గం సభ్యులకు, కార్యదర్శికి మధ్య పొంతన లేకుండా వారి సమాధానాలు ఉండడం విచిత్రం.

# జడ్జిని కలిసిన కలెక్టర్, ఎస్పి





**మహబూబాబాద్, ఏప్రిల్26, ప్రభాతవార్త**
మహబూబాబాద్ జిల్లా నూతన జడ్జిగా పదవి బాధ్యతలు స్వీకరించిన పసుపులేటి చంద్రశేఖరప్రసాద్‌ను జిల్లా కలెక్టర్ కె.శశాంక, ఎస్పి శరత్‌చంద్రపవార్‌లు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. అనంతరం జిల్లా పరిస్థితులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో సిఐ సతీష్, ఐటి అండ్ సైబర్‌సెల్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, డిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్ బాలాజీవరప్రసాద్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ ఫణిధర్, జిల్లా కోర్టు ప్రభుత్వ న్యాయవాది కొంపెల్లి వెంకటయ్య, బార్ అసోసియేషన్ ప్రసిడెంట్ దేశబోయిన వెంకటస్వామి, ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధులు లేక వెల వెల బోయిన మండల సభ

### కోరం లేక మండల సభను వాయిదా వేసిన ఎంపిడివో

### ప్రజల సమస్యలు తీర్చలేని సమావేశాలెందుకని పలువురు ప్రజా ప్రతినిధులు ?

### ప్రతి సారి మొక్కుబడిగా నిర్వహిస్తున్నారు తప్ప ఒరిగేందేమీ లేదని విమర్శలు

### కొన్ని శాఖల అధికారుల తీరువల్లే ప్రజా ప్రతినిధుల ఆగ్రహం ?

### ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం శూన్యం





**ఏటూర్‌నాగారం, ప్రభాతవార్త:**
ఏటూర్‌నాగారం మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ప్రజా ప్రతినిధులు ఎవరూ హాజరు కాకపోవడంతో సభ ఖాళీ కుర్చీలతో దర్శనమిచ్చింది. కొన్ని శాఖల అధికారుల మాత్రమే హాజరైనారు. కోరం లేకపోవడంతో మండల సభను వాయిదా వేస్తున్నట్లు ఎంపిడిఓ కుమార్ ప్రకటించారు. మండలంలో 12 గ్రామ పంచాయతీలు ఉండగా, ఒక సర్పంచ్ కూడా సమావేశానికి హాజరు కాలేదు. అలాగే మండలంలో 8 మంది ఎంపీటీసీలలో ఒకే ఒక్క 4వ ఎంపిటీసి గుడ్ల శ్రీలత దేవేందర్ (కాంగ్రెస్) హాజరైనారు. మండల సమాశానికి ప్రజా ప్రతినిధులు ఎవరూ హాజరు కాకపోడానికి కారణం మాత్రం తెలియడం లేదు. విశ్వసనీయ సమాచారం మేరకు ప్రజలు సమస్యలు తీర్చలేని మండల సభ ఎందుకనే అంశం పలు ప్రజా ప్రతినిధులు చర్చించుకున్నట్లు సమాచారం. 4 నాలుగు సంవత్సరాల కాలంలో ప్రతి సారి మండల సర్వ సభ్య సమావేశం మొక్కుబడిగా నిర్వహిస్తున్నారు తప్ప ఒరిగిందేమీ లేదనే విమర్శలున్నాయి. గతంలో జరిగిన మండల సర్వ సభ్య సమావేశంలో కొన్ని శాఖలు ఆబ్కారి, ఫారెస్టు శాఖల అధికారుల గైర్హాజర్ తీరుపై ప్రాదేశిక సభ్యులు మరియు సర్పంచ్‌లు ఆగ్రహం వ్యక్తం చేస్తూ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలని పట్టుబట్టి విషయాన్ని జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదన్నారు. ఆబ్కారి శాఖ అధికారుల తీరులో మార్పు లేదని విమర్శలున్నాయి. గ్రామాలలో విచ్చలవిడిగా బెల్టు షాపులు నిర్వహిస్తూ మద్యం ఏరులై పారుతున్నా ఆబ్కారి శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని యువత బంగారు భవిష్యత్‌ను నాశనం చేస్తున్నారని గత మండల సభలో పలు మార్లు ప్రజా ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది. కొన్ని శాఖల అధికారుల తీరు వల్లే ప్రజా ప్రతినిధులు సమావేశానికి గైర్హాజర్ అయినట్లు బలంగా వినిపిస్తుంది. ఏది ఏమైనా ములుగు జిల్లా కేంద్రం తరువాత అతి పెద్ద మండలం అయిన ఏటూర్‌నాగారం మండలం మండల సభ కోరం లేక వాయిదా పడటం ఇదే మొదటి సారి. మండల కేంద్రంలో వివిధ శాఖల కార్యాలయాలు ఉండి కూడా నిర్లక్ష్య దోరణిలో సమావేశానికి అధికారులు హాజరు కావడం లేదని పలువురు చర్చించుకుంటున్నారు. మండలంలో ఎన్నో సమస్యలుండి మండల సర్వ సభ్య సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్న ప్రజా ప్రతినిధుల ఆశలు నిరాశగానే మిగిలింది. గెలిపించిన ప్రజలకు తాము ఏమీ చేయలేక పోతున్నామనే ఆవేధన మాత్రం కొంత మంది ప్రజా ప్రతినిధులలో స్పష్టంగా కనిపిస్తుంది. ఇకముందైనా ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్, జెడ్పి చైర్మన్‌లు దృష్టి సారించి ప్రజల సమ్యల పరిష్కారానికి మునుముందు జరిగే మండల సమావేశాలకు అన్ని శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

### గూడూరు సిఐ యాసిన్

### రెండు గ్రామాల్లో కార్డన్ సెర్చ్





**గూడూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**
గ్రామాల్లో ప్రతిఒక్కరు చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఆరోగ్యాలను కాపాడుకోవాలని, శాంతి భధ్రతలకు భంగం వాటిల్లకుండా వ్యవహరించాలని గూడూరు సిఐ ఎస్‌కె యాసిన్ కోరారు. మండలంలోని గోవిందాపురం, జంగుతండా గ్రామాలలో బుధవారం కార్డెన్‌సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ రెండు గ్రామాలలోని ప్రతి ఇల్లు సోదా చేసారు. కార్డెన్ సెర్చ్ అనంతరం సిఐ ఆయా గ్రామస్తులతో మాట్లాడుతూ గ్రామాలలో గుడుంబా పెట్టవద్దని, తాగవద్దని కోరారు. ఎలాంటి గొడవలకు తావివ్వకుండా ప్రశాంత వాతావరణం నెలకొనేలా చూసుకోవాలన్నారు. ప్రత్యేకించి ప్రజలు ఉపయోగించే వాహనాలకు అన్ని రకాల డాకు ్యమెంట్లు దగ్గర ఉంచుకోవాలని, ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని సూచించారు. నేరాల నివారణకు గ్రామాల్లో స్వచ్ఛందంగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఇదిలా ఉండగా కార్డెన్ సెర్చ్ సందర్భంగా రెండు గ్రామాల్లో రెండు క్వింటాళ్ల నల్లబెల్లం, 15 కేజీల పటిక, 12 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నట్లు గూడూరు ఎస్ఐ రాణాప్రతాప్ తెలిపారు. సరైన పత్రాలు లేకుండా ఉన్న 16 ద్విచక్రవాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. గుడుంబా తయారీకి సిద్ధం చేసి ఉంచిన 1500 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేయడం జరిగిందని, 62 మద ్యం బాటిళ్లు, 35 బీర్ బాటిళ్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందని, దీనికి భాధ్యులైన పలువురిపై కేసులు నమోదులు చేసామని ఎస్ఐ తెలిపారు. కార్డెన్ సెర్చ్‌లో గూడూరు ఎస్ఐ-2 దిలీప్, కొత్తగూడ, గంగారం ఎస్ఐలు నగేష్, ఉపేందర్‌లతో పాటు ముగ్గురు ఎఎస్ఐలు, 8మంది హెచ్‌సిలు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# వడగండ్ల వానతో దెబ్బతిన్నపంటలను పరిశీలించిన కలెక్టర్

**రఘునాథపల్లి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :**
మండలంలోని మంగల్‌బండ తండాలో గత రెండుమూడు రోజులుగా కురిసిన అకాల వడగండ్ల వర్షానికి దెబ్బతిన పంటను బుధవారం జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అధికారులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షంతో పంటనష్టపయిన రైతులు పంట నష్టాన్ని అంచనా వేసే సర్వే బృందానికి సహకరించాలని ఆయన రైతులను కోరారు. పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి జిల్లాలో జరుగుతున్న పంటనష్టం సర్వే పూర్తయిన అనంతరం ప్రభుత్వానికి నివేదికలు సమర్పించి రైతులకు పంటనష్టపరిహారం అందేవిధంగా చూస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా వ్యవసాయ అధికారి వినోద్‌కుమార్, తహసీల్దార్ మహ్మద్ అన్వర్, ఏఓ కాకి శ్రీనివాస్‌రెడినడ, ఆర్ఐ అన్వేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# షీ టీమ్ ఆధ్వర్యంలో కాలేజీ విద్యార్థినీలకు అవగాహన సదస్సు

## షీ టీమ్ ఇన్స్పెక్టర్ వై.సంజీవరావు

వరంగల్ క్రైం ప్రభాతవార్త ఏప్రిల్ 26: నేరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని, జాగ్రత్తలో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని వరంగల్ షీ టీమ్ ఇన్స్పెక్టర్ వై.సంజీవరావు అన్నారు. బుధవారం ఫార్మసిటికల్ సైన్స్ కాలేజీ విద్యార్థులకు ఎన్స్పై విద్యసాగర్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఇన్స్పెక్టర్ వై.సంజీవరావు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు ఈవ్ టీజింగ్ ర్యాగింగ్ పై అవగాహన పెంచుకోవాలని అన్నారు. అమ్మాయిలు ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్ లాంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని, సైబర్ నేరాలపై సి.ఈ.ఐ.ఆర్ (సెంట్రల్ ఈక్వయిప్మెంట్ ఐడెంటిటీ రిపోర్ట్) పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ 1930 కి ఫిర్యాదు చేయాలని అపరిచిత నెంబర్ నుండి మహిళలకు ఎవరి నుండైన ఇబ్బందులుక గురైనప్పుడు, అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తించి నట్లైతే షీ టీమ్ వారికి సమాచారం ఇవ్వాలని సూచించారు. సి.పి. వాట్సాప్ నంబర్ 8712685257, సీఐ వాట్సాప్ నెంబర్ 8712685142, ఎస్.ఐ. వాట్సాప్ నెంబర్ 8712685270 కి ఫిర్యాదు చేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచి నేరస్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి చర్య తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజీ చైర్మన్ టీ. జయపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ రాజశేఖర్ హెడ్ కానిస్టేబుల్ బిచ్య నాయక్, కానిస్టేబుల్ వంశీకృష్ణ. నారాయణ రెడ్డి, చైర్మన్ కాలేజీ లెక్చరర్స్ డా.రాజశ్రీ, హెచ్.ఓ.డి డా.ప్రవీణ్, పి. సుజాత, డా.దేవేందర్ తదితరులు ఉన్నారు.




# ఇండ్లల్లో చోరీలకు పాల్పడుతున్న నిందితులు అరెస్ట్

## వరంగల్ క్రైం ఎసిపి డేవిడ్ రాజు

వరంగల్ క్రైం ప్రభాతవార్త ఏప్రిల్ 26: గ్యాస్ స్టౌవ్ రిపేర్ ముసుగులో ఇండ్లల్లో చోరీలకు పాల్పడుతున్న నిందితుడితో పాటు మరో ఇద్దరు నిందితులను సిసిఎస్, దామెర పోలీసులు సంయుక్తంగా అరెస్టు చేసారు. వీరి నుండి రెండు లక్షల ఇరువై వేల రూపాయల విలువ గల 21.5 గ్రాముల బంగారు, 220 గ్రాముల వెండి ఆభరణాలు, 15వేల ఎనిమిది వందల రూపాయల నగదు, ఒకద్విచక్ర వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి క్రైమ్స్ ఏసిపి డేవిడ్ రాజు వివరాలను వెల్లడిస్తూ పర్వతం రాజు 27 గత కొద్ది కాలంగా గ్రామాల్లో ద్విచక్ర వాహనంపై తిరుగుతు గ్యాస్ స్టౌవ్ మరమ్మత్తులు చేస్తూ జీవించేవాడు. ఇదే క్రమంలో గ్యాస్ మరమ్మత్తు ముసుగులో గ్రామాల్లో తిరుగుతూ ఒంటరిగా ఉన్న మహిళలను, తాళం వేసి ఉన్న ఇండ్లను గుర్తించి ఇంటిలో బంగారం, గబ్బు చోరీ చేసే వాడు. ఇదే నిందితుడు గత ఐదు సంవత్సరాలల్లో పలుమార్లు అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. నిందితుడు కమీషనరేట్ పరిధిలో నిందితుడు 13 చోరీలకు పాల్పడ్డాడు ఈ సంవత్సరం నిందితుడు ఈ నెల రెండవ తారీఖున దామెర పోలీస్ స్టేషన్ పరిధిలోని కంఠాత్మకూర్ గ్రామంలో వృద్ధమహిళ గొలుసు దొంగతనంలో ఇచ్చిన ఫిర్యాద ఫిర్యాదు మేరక అప్రమత్తమైన సిసిఎస్ పోలీసులు వరంగల్ పోలీస్ కమిషనర్ ఎ.వి.రంగనాథ్ ఆదేశాల మేరకు, క్రైమ్స్ డిసీపీ డి.మురళీధర్ అధ్వర్యంలో దర్యాప్తు చేపట్టి దామెర క్రాస్ వద్ద వాహనాల తనిఖీల్లో పట్టుకుని విచారించి మిగితా ఇద్దరు నిందితులను చోరీ సోత్తు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్టు చేయడంలో ప్రతిభ కనబరిచిన క్రైమ్స్ డిసిపి మురళీధర్, ఎసిపి డేవిడ్ రాజు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ రమేష్ కుమార్, ఎస్సైలు యాదగిరి, బాబురావు, శివకుమార్, దామెర ఎస్సై.రాజేందర్ హెడ్ కానిస్టేబుళ్ళ అంజయ్య, రవికుమార్, కానిస్టేబుళ్ళు వంశీలను పోలీస్ కమిషనర్ అభినందించారు.



# పద్మశాలీల ఆధ్వర్యంలో శ్రీ భద్రకాళి బ్రహ్మోత్సవాలు

## పద్మ బ్రాహ్మణుల భాగస్వామ్యంతో విజయవంతం

## వేలాదిగా పాల్గొన్న ఉమ్మడి జిల్లా పద్మశాలీ కులబాంధవులు



వరంగల్ ప్రభాతవార్త ఏప్రిల్ 26: ఓరుగల్లు ఆరాధ్య దైవం శ్రీ భద్రకాళి భద్రేశ్వర్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు బుధవారం ఉమ్మడి వరంగల్ జిల్లా పద్మశాలీల అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. పద్మశాలి వంశీయుల ఆధ్వర్యంలో జరిగిన ఉత్సవాలకు జిల్లా నలు మూలల నుండి పద్మశాలి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ ఉత్సవాలకు వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి ప్రభాకర్ పద్మశాలి రాష్ట్ర ఉపాధ్యక్షులు దంపతులకు ఆలయ ఈ.ఓ శ్రీమతి శేషుభారతి, ముఖ్య అర్చకులు చెప్పెల వెంకటనాగరాజ శర్మలు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించిన పిదప స్నపన మండపంలో జపహోమార్చన అభిషేకములు నిర్వహించిన పిమ్మట బలిహరణ జరిపి వాహన సేవలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులు దాదాపు 1000కి పద్మశాలి సంఘంవారు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం భద్రకాళి భద్రేశ్వర్ల బ్రహ్మోత్సవాల్లో ఒక్కరోజు పద్మశాలీలు ఉత్సవాలు నిర్వహిస్తారని అందులో భాగంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. పార్టీలకు సంఘాలకు అతీతంగా పద్మశాలీలు ఈ ఉత్సవాల్లో భక్తి శ్రద్ధలతో పాల్గొని భక్తిని బలాన్ని నిరూపించారని తెలిపారు. ప్రతి ఒక్కరూ సకుటుంబ సమేతంగా పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు, సాంబారి సమ్మారావు, వరంగల్ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు ఆడెపు రవిందర్, వొద్నాల నరేందర్, ఈగ మల్లేశం, గోరంటల రాజు, బేతి అశోక్, గుండు శ్రీనివాస్, బచ్చు ఆనందం, చిప్ప వెంకటేశ్వర్లు, వేముల నాగరాజు, మంతెన సునీత జిల్లా పరపతి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## మానసిక అభివృద్ధితోనే పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు

### ఐ.సి.డి.ఎస్ సిడిపిఓ విశ్వజ

వరంగల్ ప్రభాతవార్త ఏప్రిల్ 26:



మానసిక శారీరక అభివృద్ధితోనే పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఐ.సి.డి.ఎస్ సిడిపిఓ విశ్వజ అన్నారు. బుధవారం ప్రాజెక్టు ఉర్సు సెక్టార్ సూపర్వైజర్ శ్రీమతి బత్తిని రమాదేవి అధ్యక్షతన 33,41 డివిజన్లోని అంగన్వాడి కేంద్రం ప్రీస్కూల్ డే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వజ ముఖ్య అతిగా పాల్గొని మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు 90 శాతం మెదడు అభివృద్ధి చెందుతుంది. అంగన్వాడి టీచర్లు ఆటపాటలతో విద్య నేర్పించడం వల్ల పిల్లలు శారీరక మానసికంగా అభివృద్ధి చెందడం జరుగుతుంది. చిత్తశుద్ధితో ప్రీస్కూల్ కార్యక్రమాలు నిర్వహించాలని ప్రతి బిడ్డకు సంవత్సరంలో మూడుసార్లు జూలై చివరి వారం డిసెంబర్ ఏప్రిల్ నెలలో మొదటి లేదా రెండో వారంలో పిల్లల అభివృద్ధి పెరుగుదల పరిశీలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశాలు, అంగన్వాడీ టీచర్లు జయ మమత యశోద జ్యోతి రాణి సుకన్య సుజాత నజీమా హైమావతి, వినీత, శాంతా, ఆయాలు, తల్లులు పిల్లలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

### వడ్లు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

ఐనవోలు ప్రభాతవార్త ఏప్రిల్ 26:



రైతును రాజును చేయడమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు కెసిఆర్ కృషి చేస్తున్నారని వర్ధన్నపేట ఎమ్మెల్యే వరంగల్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు ఆరూరి రమేశ్ అన్నారు. బుధవారం నందనం సహాకార సంఘం ఆధ్వర్యంలో నందనం, రాంనగర్, రెడ్డిపాలెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన వడ్లు కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల కోసం దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా సిఎం కెసిఆర్ కృషి చేస్తున్నాడని అన్నారు. ప్రజలకోసం ప్రవేశ పెట్టిన సంక్షమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని రైతు బంధు, రైతు భీమా, 24గంటల ఉచిత కరెంటు, ఇలా ఎన్నో సంక్షమ పథకాలతో మందంజలో ఉన్నాడని అన్నారు. రైతుల కోసం అహర్నిషలు కష్టపడి పండించిన ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్నారు. దాన్యం క్రయ విక్రయాల్లో దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సహాకార సంఘాలకు విక్రయించాలని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ మార్నెని ధర్మారావు, జడ్పి వైస్‌చైర్మన్ గజ్జెల శ్రీరాములు నందనం సొసైటి వైస్ చైర్మన్ తక్కల్లపల్లి చందర్ రావు, సర్పంచులు సొసైటీ డైరెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త

# ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలి

**- ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య**



**స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :**
ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. బుధవారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో సెర్ప్, డీఆర్‌డీఏ, ఐకేపీ మహిళ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే రాజయ్య ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు దళ్ళారుల చేతుల్లో మోసపోకుండా ఉండడానికి రాష్ట్ర ప్రభుత్వం రైతుపండించిన పంటకు మద్దతు ధరను కల్పిస్తూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులు వారి పొలాల వద్దనే ధాన్యాన్ని శుభ్ర పర్చుకుని కొనుగోలు కేంద్రాలకు తీసుకరావాలని తెలిపారు. ప్రకృతి వైఫరిత్యాల వల్ల అకాల వర్షాలుపడి కొన్నిచోట్ల రైతులు తీవ్రంగా నష్టపోవడం జరిగిందని, రానున్న నాలుగు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని, ధాన్యం వెంటవెంటనే కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు. వివిధ కారణాల వల్ల తరుగు తీయవద్దని, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించడం జరిగిందన్నారు. వీలైనంత వరకు త్వరితగతిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ధాన్యం కొనుగోల్లు ప్రారంభించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోవిందు ఆనందం, ఉపసర్పంచ్ ముక్కెర మహేందర్, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్‌రెడినడ, ఎంపీవో సుధీం కుమార్, పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్, వార్డుసభ్యుడు జోగు లింగస్వామి, జిల్లానాయకులు అశోక్, గోవిందు, ఏపీఎం కవిత, సీఏలు గుగ్గిళ్ల మల్లిక, ముక్కెర యాకలక్ష్మీ, స్వరూప, శారద, కమల, యాదలక్ష్మీ, రజని తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలి



**కొడకండ్ల, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :**
మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు పులిగిల్ల ఉపేందర్ అధ్యక్షతన బుధవారం పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. సమావేశానికి కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి పెదగాని సోమయ్య మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలోని రైతులు ఇటీవల కురిసిన అకాల వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఫసల్‌బీమా యోజన పథకాన్ని అమలు చేసి ఉంటే ఈరోజు నష్టపయిన రైతులకు ఇన్సూరెన్స్ ద్వారా నష్టపరిహారం వచ్చే అవకాశం ఉండేదని, రైతుబంధు ఇచ్చి వ్యవసాయ సంబంధించిన సబ్సిడీలు రైతులకు అందించకుండా రైతులను నట్టేటా ముంచుతున్నది తెలంగాణ ప్రభుత్వం అని విమర్శించారు. రాష్ట్రనాయకులు లేగ రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ వడగండ్ల వర్షానికి నష్టపోయిన రైతులకు రాష్ట్రప్రభుత్వం రూ.10వేలు ఆర్థికసాయం చేస్తానని చెప్పి నేటివరకు ఆర్థికసాయం అందించలేదని, మంత్రి దయాకర్‌రావు అకాల వర్షంతోనష్టపోయిన రైతులను పరామర్శించకుండా బీఆర్‌ఎస్ ప్లీనరీ అని చెప్పి టీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు విందులు, వినోదాలు, జల్సాలు చేస్తున్నారన్నారు. ఒక ఎకరాకు రూ.50వేల వరకు పెట్టుబడి పెట్టిన రైతులకు అకాల వర్షం వల్ల నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25వేల చొప్పున ఆర్థికసాయం అందించాలని, లేనిచో రైతులతో కలిసి ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ పూసల శ్రీమాన్, కోకన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్, జిల్లా కార్యదర్శి మోడపల్లి సోమన్న, జిల్లా అధికార ప్రతినిధి చింత సృజన్, దేవరపల్లి మండల అధ్యక్షులు భాగాల నవీన్‌రెడ్డి, సత్తయ్య పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ సెంటర్‌లలో స్కూల్‌డే




**రఘునాథపల్లి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :**
మండలంలోని కంచనపల్లి, వెల్దిగ్రామాల్లో ని అంగన్‌వాడీ సెంటర్లలో స్కూల్‌డే కార్యక్రమాలను బుధవారం నిర్వహించారు. కంచనపల్లి గ్రామం అంగన్‌వాడీ సెంటర్‌లో జరిగిన కార్యక్రమానికి గ్రామసర్పంచ్ విజయ నాగేశ్వరరావు, ఎంపీటీసీ కేమిడి రమ్యరాజు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మూడుసంవత్సరాల పిల్లల మెదడు 90శాతం అభివృద్ధి చెందుతుందని ఈసమయంలోనే పిల్లలకు ఎన్నో అవకాశాలు కల్పిస్తే తప్ప వారి మెదడు పూర్తిగా అభివృద్ధి చెందదని అన్నారు. ఈ అవకాశం కేవలం అంగన్‌వాడీ సెంటర్లతోనే సాధ్యమవుతుందని తెలిపారు. అంగన్‌వాడీ సెంటర్లలో అభ్యాసమే కాకుండా ఆటలు, పాటలు అనుభవాలు, కథలు నేర్పాలని టీచర్లకు సూచించారు. ప్రతీ తల్లిదండ్రులు స్కూల్‌కంటే ముందు పిల్లలను అంగన్‌వాడీ సెంటర్లకు పంపించాలని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ వి.సంజిత, విధుల సౌందర్య, సరోజ, రాజేశ్వరి, మమత, వెల్ది అంగన్‌వాడీ టీచర్లు రజిత, యాదలక్ష్మీ, లావణ్య, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన పంటకు ఎకరాకు రూ.40వేలు ఇవ్వాలి

**-రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు అన్వేష్‌రెడ్డి**



**బచ్చన్నపేట, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :**
వడగండ్ల వర్షాలతో నష్టం వాటిల్లిన పంటకు ప్రతీ రైతుకు ఎకరానికి రూ.40వేలు అందించి ప్రభుత్వం ఆదుకోవాలని రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంకటి అన్వేష్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం మండలంలో కేశిరెడ్డిపల్లి గ్రామంలో గత రెండురోజులు కురిసిన వడగండ్ల వానకు దెబ్బతిన వరి, మామిడిపంటలను పరిశీలించారు. ఈసందర్భంగా రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంకటి అన్వేష్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడీ తీసివేయడం వలన విపత్తువల్ల జరిగే నష్టాలకు రైతులు నష్టపోతున్నారు. నెల క్రితం సీఎం కేసీఆర్ ఖమ్మంలో వర్షాలు పడితే హెలికాప్టర్ మీద వచ్చి ప్రతీ రైతుకు ఒక ఎకరాకు రూ.10వేలు ఇస్తాం అన్నారు. కానీ ఇప్పటివరకు ఒక్కరూపాయి ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. బచ్చన్నపేట మండలంలో వడగండ్లు వర్షానికి వరిపంట నూటికి నూరు శాతం రాలిపోయినవి ఎకరాకు రూ.40వేలు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. కార్యక్రమంలో కిసాన్ స్టేట్ కాంగ్రెస్ కో ఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పిన్నింటి నారాయణరెడ్డి, నియోజకవర్గ కిసాన్ కోఆర్డినేటర్ జంగిటి నరేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వంచ వెంకట్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, మండల ఉపాధ్యక్షుడు బాల్నె రాజేష్, బాల్నె రమేష్, హరీష్‌రెడ్డి, చిలుక ప్రవీణ్, మామిడాల చెన్నయ్య, సతీష్‌రెడ్డి, దామెర రాకేష్, నవీన్, సిద్దులు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి



**రఘునాథపల్లి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :**
గత రెండుమూడు రోజులుగా కురిసిన వడగండ్ల వానకు పంటలు దెబ్బతిన్న రైతులకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు మాదాసి వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని ఆంధ్రతండాలో పంటనష్టపోయిన రైతుల వద్దకు వెళ్లి పరిశీలించారు. ఈసందర్భంగా వెంకటేశ్‌మాట్లాడుతూ ఒకవైపు రైతులు పంటనష్టపోయి ఏడుస్తుంటే మరోవైపు ఆత్మీయ సమావేశాల పేరుతో బీఆర్‌ఎస్‌పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు డీజె డ్యాన్స్‌లు, కోలాటాలు ఆడటం సిగ్గుచేటన్నారు. అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి పండించిన పంట నీటిపాలు కావడంతో రైతులకు కన్నీళ్లే మిగిలాయని ఆయన అన్నారు. ప్రభుత్వ అధికారులు వెంటనే గ్రామాలను సందర్శించి రైతుల పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు న్యాయం చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. తెలంగాణ ప్రభుత్వం రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద పోసిన వరిధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా తడిసిన ప్రతీ గింజను కొనుగోలు చేయాలని డిమాండ్‌చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్‌బీమా పథకం రాష్ట్రంలో అమలు చేయకుండా అడ్డుపడుతు రైతులను అరిగోస పెడుతున్న కేసీఆర్ నియంత పాలన అంతమొందించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ మండలఅధ్యక్షుడు వల్లాల వెంకటేశ్‌యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి ద్యావర రాజు, బీజెవైఎం మండల అధ్యక్షులు మల్కాపురం శ్రీకాంత్, బీజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి శరత్, రైతులు పాల్గొన్నారు.

## రైతువ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు



**రఘునాథపల్లి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :**
కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు రైతు వ్యతిరేక ప్రభుత్వాలని కాంగ్రెస పార్టీ కిసాన్‌సెల్ రాష్ట్ర అధ్యక్షుడు సంకటి అన్వేష్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఖిలాషాపురం ఎంబీ తండాలో అకాల వర్షాలకు పంటనష్టపోయిన రైతుల పొలాల వద్దకు వెళ్లి ఆయన పరిశీలించారు. ఆయనతో ఆరుగాలం శ్రమించి పంట అకాల వర్సంతో నీటమునిగి తీవ్రంగా నష్టం జరిగిందని రోధిస్తూ కన్నీరు మున్నీరయ్యారు. దీంతో ఆయన వారికి పంటనష్టపరిహారం వచ్చేవరకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకవచ్చి రైతులకు నష్టపరిహారం అందేలా చూస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం పాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సందర్శించగా వడగండ్ల వానకు రైతుల తడిసిన ధాన్యం చూపిస్తూ రైతులు ఆయనతో తమ గోడును వెళ్లబోసుకున్నారు. వెంటనే మండలంలో కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు తీసుకవచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశానికి వెన్నముకైన రైతన్నపట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న తీరు ఆక్షేపణీయంగా ఉన్నాయని అన్నారు. ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన పంటలకు ఒకవైపు సరైన మద్దతు ధర లేక నష్టపోతుంటే మరోవైపు అకాల వర్షాల వల్ల పెట్టిన పెట్టుబడులు రాక రైతాంగం అప్పుల ఊబిలో కూరుకపోతుందని ఆయన అన్నారు. రైతాంగం వడగండ్ల వానతో నష్టపోయి ఉంటే అధికారులు కన్నెత్తి కూడా చూడకపోవడంపట్ల ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. గత మూడునాలుగు రోజుల నుంచి కురుస్తున్న అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు రూ.10వేలు చెల్లించి తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లానాయకులు లింగాజి, గాదె మహేందర్‌రెడినడ, సుభాష్‌చందర్‌రెడ్డి, బొమ్మ రమేష్, మండల అధ్యక్షుడు కోళ్లరవిగౌడ్, ఎంపీటీసీ అల్లిబిల్లి కృష్ణ, రైతులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- ఎమ్మెల్యే రాజయ్య**



రఘునాథపల్లి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త : పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద గల కమ్యునిటి హాల్‌లో తహసీల్దార్ అన్వర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 44మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి కుటుంబాలకు ఆర్థిక భరోసా ఇవ్వడానికి సీఎం కేసీఆర్ కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ ముసిపట్ల విజయ్, మాజీ ఎంపీపీ వై.కుమార్‌గౌడ్, ఆర్‌ఐలు బలరాం, అన్వేష్, జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, పార్టీ మండల కార్యదర్శి ముసిపట్ల అశోక్, నియోజకవర్గ మహిళ కోఆర్డినేటర్ మడ్లపల్లి సునీత, సోషల్‌మీడియా ఇన్‌చార్జి తిప్పారపు రమ్య, ప్రచార కార్యదర్శి టి.వెంకటేశ్‌యాదవ్, మండల మహిళ అధ్యక్షురాలు తిప్పారపు మమత, కార్యదర్శి మున్సిపల్ అశోక్, యూత్ అధ్యక్షుడు దుబ్బాక హరీష్, పాల్గొన్నారు.

# రైతులకు అండగా తెలంగాణ ప్రభుత్వం



**- ఎమ్మెల్యే డాక్టర్ టి.అంజయ్య**

రఘునాథపల్లి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త : రైతులు ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. బుధవారం పార్టీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం మండలంలోని కొత్తగూడెంలో ఇటీవల కురిసిన వడగండ్ల వానకు క్షేత్రస్థాయిలో పర్యటించి దెబ్బతిన్న పంటలను ఆయన పరిశీలించారు. అదేవిధంగా పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తడిసిన ధాన్యంను రైతులతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దురదృష్టవశాత్తు గత రెండుమూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రైతులకు ఇబ్బందులపట్ల ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. రైతులు ఎవరూ కూడా అధైర్యపడవద్దని, తెలంగాణ ప్రభుత్వం తప్పకుండా వారిని ఆదుకుంటుందని ఆయన భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ ముసిపట్ల విజయ్, పాక్స్ చైర్మన్ బీమలపాటి రవీందర్, ఏఈవో కాకి శ్రీనివాస్‌రెడ్డి, నియోజకవర్గ మహిళ కోఆర్డినేటర్ మడ్లపల్లి సునీత, సోషల్‌మీడియా ఇన్‌చార్జి తిప్పారపు రమ్య, ప్రచార కార్యదర్శి టి.వెంకటేశ్‌యాదవ్, మండల మహిళ అధ్యక్షురాలు తిప్పారపు మమత, కార్యదర్శి మున్సిపల్ అశోక్, యూత్ అధ్యక్షుడు దుబ్బాక హరీష్, ప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యం చూసి కన్నీరుపెడుతున్న రైతులు



స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త : మండలంలోని విశ్వనాథపురం గ్రామంలోని ఐకేపీ సెంటర్‌లో అకాలవర్షాలతో తడిసిన ధాన్యాన్ని చూసి కన్నీరు పెడుతున్న రైతులను బుధవారం బీజెవైఎం జనగామ జిల్లా అధికార ప్రతినిధి పూండ్రు నవీన్‌రెడ్డి పరామర్శించారు. ఈసందర్భంగా నవీన్‌రెడ్డి మాట్లాడుతూ అకాల వర్షాలు, ఈదురుగాలులతో పంటలు దెబ్బతిన్న రైతులకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రం ప్రారంభమై మూడురోజులు గడుస్తున్నా ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో గత మూడురోజులుగా కురిసిన వర్షాలతో పంటనష్టపోయిన రైతులను పరామర్శించకుండా ఎమ్మెల్యే రాజయ్య ప్లీనరీ సమావేశం నిర్వహించి సంబరాలు చేసుకోవడం బాధాకరమన్నారు. ఎమ్మెల్యే రాజయ్య నియోజకవర్గం అభివృద్ధిలో రాష్ట్రంలో నాల్గవ స్థానంలో ఉందన్నారని ఇదేనా అభివృద్ధి అని ప్రశ్నించారు. ఎలాంటి నిబంధనలు లేకుండా తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల బీజేవైఎం ఆధ్వర్యంలో రైతులతో కలిసి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడిచేస్తామని హెచ్చరించారు.

## ఘనంగా అంగన్‌వాడీ స్కూల్ డే కార్యక్రమం



స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త : మండలంలోని తాటికొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం అంగన్‌వాడీకేంద్రాల స్కూల్‌డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రెండవ అంగన్‌వాడీ కేంద్రం టీచర్ ధనలక్ష్మీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ చల్లా ఉమాసుధీర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రీ స్కూల్ యొక్క ప్రాముఖ్యత, అంగన్‌వాడీ కేంద్రాల్లో జరిగే ప్రీస్కూల్ కార్యక్రమాలు పిల్లల్లో జరిగే సమగ్ర వికాసం ఎలా జరుగుతుందని తల్లిదండ్రులకు వివరించి అభివృద్ధి పరిశీలన పుస్తకం పిల్లల యొక్క ప్రగతి పత్రాని ఇవ్వడం జరిగింది. సంసిద్ధ యాప్ ఈసీసీఈ పిల్లలకు, తల్లిదండ్రులకు టీచర్స్‌కు సరైన విధంగా కృత్యాలు ఉపయోగపడేలా ఈ యాప్‌ను వినియోగించుకోవాలని వివరించారు. వేసవి సెలవులు రావడంతో పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేకదృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మారపాక రాములు, పంచాయతీ కార్యదర్శి జల్లెల శేఖర్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సంధ్యారాణి, అంగన్‌వాడీ టీచర్లు పద్మ, అరుణ, రంగమ్మ, ప్రభావతి, సులోచన, లలిత, అంగన్‌వాడీ ఆయాలు, గ్రామపెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

# పాలకుర్తి వార్త

## జయశంకర్‌నగర్, వీవర్స్‌కాలనీలో కుక్కల బీభత్సం



జనగామ, ఏప్రిల్ 26 ప్రభాతవార్త : జనగామ జిల్లాకేంద్రంలోని జయశంకర్ నగర్ వీవర్స్ కాలనీలో కుక్కలు బీభత్సం సృష్టించాయి. బుధవారం సాయంత్రం వీధులలో ఆడుకుంటున్న చిన్నారులను కుక్కలు ఒకదానికొకటి కరుచుకుంటు ఆడుకుంటున్న నలుగురు చిన్నారులపై దాడిచేశాయి. ఈ దాడిలో ఇద్దరు చిన్నారులకు తీవ్రగాయాలు కాగా స్థానికులు వెంటనే స్పందించి వారిని జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో సుతారి పనిచేసుకుంటున్న భానుకుమారుడు నాలుగు సంవత్సరాల లిఖిత్‌తోపాటు భవ్యశ్రీ, మరో ఇద్దరు చిన్నారులు ఉన్నారు. కుక్కలను తరిమేయడంలో మున్సిపల్ అధికారులు తీవ్రమైన నిర్లక్ష్యం చేస్తున్నారని, మున్సిపల్ అధికారులు వెంటనే చర్యలు తీసుకుని 11, 12వ వార్డులలో ఉన్న కుక్కలను తరలించాలని నిరసన వ్యక్తం చేశారు.

## రైతులకు మందులు పంపిణీ



స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త : మండలంలోని కొత్తపల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకు ధాన్యాన్ని తీసుకవచ్చే రైతులకు, కొనుగోలు కేంద్ర నిర్వాహకుల ఆరోగ్యానికి సంబంధించిన మందులను, ఓఆర్ఎస్ ప్యాకెట్లను సీహెచ్‌వో కిషన్‌రావు బుధవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలం కారణంగా రైతులు నిర్వాహకులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా దోమల వల్ల మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. కావున ఇంటి పరిసర ప్రాంతాల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని గ్రామ ప్రజలకు తెలియచేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గోవిందు ఆనందం, ఏపీఎం కవిత, ఐకేపీ మహిళలు, ఆశావర్కర్లు, రైతులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు సీఎం సహాయనిధి



కొడకండ్ల, ఏప్రిల్ 26 ప్రభాతవార్త : మండలంలోని రామవరం గ్రామానికిచెందిన సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు మండలపార్టీ అధ్యక్షుడు సిందె రామోజీ చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా లబ్ధిదారులు సోమరాములుకు రూ.17,500, బి.నర్సయ్యకు రూ.15వేలు, బి.చిలుకమ్మకు 25వేలు విలువైన చెక్కులను అందచేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మందుల శిరీష మల్లేశ్, ఎంపీటీసీ చెంచు మణెమ్మ రాజిరెడ్డి, రైతుసేవా సహకార సంఘం వైస్‌చైర్మన్ మేటి సోమరాములు, గ్రామపార్టీ అధ్యక్షుడు యాకూబ్, ఉపసర్పంచ్ తండా రేణుక, పులిగిల్ల కుమార్, మేటి నరసింహస్వామి, శ్రీను, బి.సోమన్న, పార్టీ ముఖ్యనాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త



భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# సింగరేణి ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ

భూపాలపల్లి, ఎప్రిల్26, ప్రభాతవార్త

భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి ఆసుపత్రిని బుధవారం డైరెక్టర్ ఫైనాన్స్ అండ్ ఫా ఎన్ బలరాం, ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావుతో కలసి ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా వైద్యశాలలోని ఓపీ, వార్డులు, కాజువాలిటి వార్డులను తనిఖీ చేసి రోగులను పలకరించి అందుతున్న వైద్య సదూపాయాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో రోగులతో పాటు అటెండెంట్‌లను అందుతున్న సదూపాయాలు, ఇంకా చేపట్టాల్సిన చర్యలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాలు, సెంట్రల్ మెడికల్ స్టోర్, రికార్డులను పరిశీలన చేశారు. ప్రతి వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని, రోగులతో మంచిగా ప్రవర్తించాలని సూచించారు. అనంతరం కేటికే ఓసీపీ 2 ఉపరితల గనిని



సందర్శించి వ్యూ పాయింట్ వద్దకు వెళ్లి పరిశీలన చేశారు. గనులలో జరుగుతున్న పనివిధానాలు, స్థితిగతులు, యంత్రాల పనితీరు వంటి అనేక అంశాలపై అధికారులతో చర్చించారు. ఓసీపీ 02లో నిర్దేశించిన లక్ష్యాలను సాధించుటకు తగు చర్యలు చేపట్టాలని కోరారు. డైరెక్టర్ వెంట ప్రాజెక్టు ఆఫీసర్ వెంకట్రామిరెడ్డి, గని మేనేజర్ బిక్షమయ్య, సేఫ్టీ ఆఫీసర్ నజీర్, సర్వే ఆఫీసర్ రామక్రిష్ణ, డిప్యూటి సీఎంఓ డాక్టర్ పద్మజ, సీనియర్ సెక్యూరిటి ఆఫీసర్ ఎండి షరీఫ్ పాల్గొన్నట్లు అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం తెలిపారు.

## షర్మిల దీక్షకు మద్దతు తెలుపుతున్న కిషన్

భూపాలపల్లి, ఎప్రిల్26, ప్రభాతవార్త



వైఎస్సార్ టీపీ అఖిలపక్షం ఆద్వర్యంలో రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ ఇందిరాపార్క్ వద్ద వైఎస్ షర్మిల చేపట్టిన నిరాహారదీక్షకు భూపాలపల్లి జిల్లా అద్యక్షుడు అప్పం కిషన్ పాల్గొని మద్దతు పలికారు. నిరుద్యోగుల పక్షాన చేపట్టిన దీక్షకు తమ సంఘీభావం తెలిపినట్లు వెల్లడించారు. ఆయన వెంట నాయకులు కృష్ణ, సదయ్య, మదుకర్, రమేష్, సురేష్ పాల్గొన్నారు.

## నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే, కలెక్టర్

భూపాలపల్లి, ఎప్రిల్26, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంను బుధవారం ఎంఎల్ఎ గండ్ర వెంకట రమణారెడ్డి, కలెక్టర్ భవేశ్‌మిశ్రా పరిశీలించారు. జూన్ చివరి నాటికి భవన నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఆర్అండ్‌బి అధికారులను వారు ఆదేశించారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సంస్థ చైర్మన్ డాక్టర్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి, భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్ధూ, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమోషన్‌లను త్వరితగతిన భర్తీచేయాలి

భూపాలపల్లి, ఎప్రిల్26, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియాలో పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్‌లను త్వరితగతిన భర్తీ చేయాలని సింగరేణి డీజీఎం పర్సనల్ అజ్మీర తుకారాం అధికారులను ఆదేశించారు. సింగరేణి జీఎం కార్యాలయంలో బుధవారం వివిధ గనుల సంక్షేమాధికారులు, ఓఎస్, పీఓఏలతో సమీక్ష నిర్వహించారు. టైమ్ రేటెడ్ ప్రమోషన్లు, టర్మినల్ బెనిఫిట్స్, కారుణ్య నియామక ఉత్తర్వులు అందజేయాలని, రామప్ప కాలనీలో నిర్మించిన 994 క్వార్టర్స్‌ను కార్మికులకు కేటాయించుటకు చర్యలు తీసుకోవా లన్నారు. పెండింగ్‌లోని ఉన్న ప్రమోషన్‌లను సత్వరమే భర్తీ చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పర్సనల్ మేనేజర్ శివకేశవరావు, క్రాంతికుమార్, ఏఎస్ఓ డి సంజీవరావు పాల్గొన్నారు.

## నర్సరీలను సందర్శించిన యంపిడిఓ

కాటారం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

మండలంలోని మేడిపల్లి, కొత్తపల్లి గ్రామ పంచాయతీలలో గల నర్సరీలను బుధవారం యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ సందర్శించారు. ఈసందర్భంగా నర్సరీలలో మొలకెత్తిని బ్యాగ్‌లలో లోకల్ సీడ్ కానీ, పూల మొక్కల కొమ్మలను మందార, గులాబి, మల్లె, గన్నేరు మొక్కలను కటింగ్ చేసి నాటాలని సూచించారు. అదేవిధంగా అటవీ మొక్కలు రావి, జువ్వి, వేప, కానుగ మొదలగు మొక్కలను, లోకల్ విత్తనాలను పెట్టాలని అన్నారు. ప్రతి రోజు రెండు పూటలా ఉదయం ఏడు గంటలకు, సాయంత్రం ఐదు గంటల తర్వాత నీటిని పట్టాలని తెలిపారు. యంపిడిఓతో పాటు పంచాయతీ కార్యదర్శులు రాకేష్, జ్యోష్ణ పాల్గొన్నారు.

## పనులను నిలపడం పట్ల కౌన్సిలర్ ఆగ్రహం

భూపాలపల్లి, ఎప్రిల్26, ప్రభాతవార్త



భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని రాంనగర్, సుభాస్‌కాలనీలో నిర్మాణం చేపట్టనున్న ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం పనులను ప్రారంభించుటకు బుధవారం ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి హాజరయ్యారు. ఆర్థాంతరంగా భవన నిర్మాణం కోసం వేసిన శిలాఫలకంను ప్రారంభించకుండా వెనుదిరిగి వెళుతున్న క్రమంలో కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్ నిరసన తెలిపారు. ఆరోగ్య ఉప కేంద్ర భవన నిర్మాణం కోసం అనుమతులు వచ్చినప్పటికి కొంత మంది స్వార్థ ప్రయోజనాల కోసం శిలాఫలకంను ఎంఎల్ఎ ప్రారంభించకుండా నిలుపుదల చేశారని ఆరోపించారు. అదే స్థలంలో నిర్మాణ పనులు చేపట్టని పక్షంలో కాలనీ వాసులతో ఆందోళన కార్యక్రమం చేపట్టనున్నట్లు కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్ ప్రకటించారు.

## పొలాలను పరిశీలించిన వ్యవసాయాధికారి

మహముత్తారం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

మండలంలో గాలి వానల వలన పడిపోయిన వరి పొలాలను పరిశీలించినట్లు మండల వ్యవసాయాధికారి కె.సతీష్ ప్రకటనలో పేర్కొన్నారు. క్రింద పడపిఓయిన వరి పైరును కూళీలతో కానీ రైతులు కానీ పైకి తీసి నిలబెట్టి కట్టాలన్నారు(జడ చుటుటన వేయాలి). దీని వలన గింజలు పాడయ్యే అవకాశాన్ని తగ్గించవచ్చన్నారు. మడులల్లో నీరు నిలువ ఉంటే త్వరగా కాలువల ద్వారా నీటిని బయటకు పంపివ్వాలని సూచించారు. పూతదశలో కానీ పాలుపోసుకునే దశలో ఉన్న పైరుపై మెడ్రాకొనజోల్ 2యంఎల్/లీటర్ లేదా ప్రోపికొనజోల్ 1యంఎల్/లీటర్ సాయంత్రం వేళల్లో పిచికారి చేయాలన్నారు. గింజ గట్టుపడిన కంకులు నీటిలో మునిగి ఉంటే 50గ్రాముల ఉప్పు ఒక లీటరు నీటికి కలిపి కంకులు, గింజలు పూర్తిగా తడిచేలా పిచికారి చేయాలన్నారు. దీని వలన గింజలు మొలకెత్తకుండా రంగు మారకుండా ఉంటాయని వ్యవసాయాధికారి సతీష్ రైతులకు వివరించారు.

## యువకుల ఎన్నో ఏండ్ల కళ సాకారమైన వేళ

కాటారం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా జడ్పీ చైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ ఆధ్వర్యంలో జిల్లా స్పోర్ట్స్ నిధుల నుండి రూ.30లక్షల నిధులను మంజూరు కావడంతో మండల యువత హర్షం వ్యక్తం చేస్తున్నట్లు బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు రామిళ్ల కిరణ్ బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. నిధుల మంజూరైనటువంటి ప్రొసిడింగ్ కాఫీని జడ్పీ క్యాంప్ కార్యాలయంలో మీడియా సమక్షంలో బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్ చూపించారు. రూ.30లక్షల నిధులు మినీ స్టేడియానికి కేటాయించినందుకు గాను మండల క్రీడాకారులు, యువకులు జడ్పీ చైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్‌కు, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

# నిర్మించిన క్వార్టర్స్‌ను కార్మికులకు అలాట్‌మెంట్ చేయాలి

భూపాలపల్లి, ఎప్రిల్26, ప్రభాతవార్త

భూపాలపల్లి ఏరియాలో నూతనంగా నిర్మించిన రామప్ప కాలనీ క్వార్టర్స్‌ను సింగరేణి కార్మికులకు మాత్రమే కేటాయించాలని లేని పక్షంలో ఐఎన్‌టియుసి ఆద్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని ఆ సంఘం బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య వెల్లడించారు. బుధవారం పట్టణంలోని బ్రాంచీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణికి చెందిన క్వార్టర్స్‌ను కార్మికేతరులకు కేటాయిస్తున్న క్రమంలో ఇప్పటి వరకు ఐఎన్‌టియుసి మాత్రమే అడ్డుకోవటం జరుగుతుందని, రామప్ప కాలనీ క్వార్టర్స్‌ను ఇతరులకు కేటాయించాలని ప్రయత్నాలు చేస్తే అడ్డుకుంటామని హెచ్చరించారు. అంతేకాకుండా మంజూర్‌నగర్ బంగ్లా ఏరియాలోని కొంత మంది అధికారులకు చెందిన క్వార్టర్స్‌ను ఖాళీచేయాలని కార్పోరేట్ నుండి ఆదేశాలు వచ్చినట్లు తమ దృష్టికి వచ్చిందని, కొంత మంది ప్రభుత్వ



ఉన్నతాధికారులు, జడ్జీలకు కేటాయించటం కోసం ఒత్తిడి తీసుకువస్తున్నట్లు సమాచారం ఉందన్నారు. సింగరేణికి చెందిన క్వార్టర్స్‌ను ప్రభుత్వ అధికారులు, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులకు కేటాయిస్తే తీవ్రంగా వ్యతిరేకిస్తామని వెల్లడించారు. ఎంతో కష్టపడి సింగరేణి సంస్థను లాభాల బాటకు తీసుకువస్తున్న క్రమంలో వారి కోసం నిర్మించిన క్వార్టర్స్‌ను ఇతరులకు కేటాయించటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రభుత్వం అవసరమైతే వారికి నూతన భవనాలు, క్వార్టర్స్ నిర్మాణం చేపట్టి అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేణుగోపాల్ యాదవ్, సిరంగి రాజయ్య, సంధి జనార్ధన్, బండి శ్రీనివాస్, పోనగంటి క్రిష్ణ, చిరుత లక్ష్మీనారాయణ, కూకట్ల రాజయ్య, బోగి మల్లయ్య, సజ్జనపు అశోక్, గుగులోత్ దేవిలాల్, బన్సిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# చేతికొచ్చిన పంట నీటిపాలు- కన్నీరు పెడుతున్న రైతు

మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త





రైతు ఎండనకా, వననకా ఆరుగాలం కష్టించి పంటసాగు చేస్తే చేతికొచ్చిన పంట అకాల వర్షానికి నీటిపాలు కావడంతో కన్నీరు మున్నీరు అవుతున్నారు. గత మూడు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు వరితోపాటు మొక్కజొన్న, ఇతర వాణిజ్య పంటలు, దాన్యం కొనుగోలు కేంద్రాలల్లో నిల్వ ఉంచిన ధాన్యం, మిర్చి ఇతర పంటల ధాన్యాలు పూర్తిగా తడిసి ముద్దయ్యాయి. రైతులు అకాల వర్షానికి తీవ్రంగా నష్టపోయ్యామనే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ప్రభుత్వం నష్టపోయిన పంటలకు ఏకరాన రూ.10వేలు ఇస్తామని స్వయంగా ముఖ్యమంత్రి చెప్పగా ఇప్పటికీ నష్టపరిహారం రైతులకు అందలేదని వారు వాపోతున్నారు. పగటిపూట సమయంలో పూర్తిగా వాతావరణం పొడిగా ఉండడం, రాత్రి వేళల్లో ఉరుములతో కూడిన భారీ వర్షాలు రావడం చేతికొచ్చిన పంటలు నెలమట్టం కావడం అది చూసిన రైతులు గుండెపగిలేలా రోదిస్తున్నారు. దీంతో అన్నదాతలు ఆగమాగం అవుతున్నారు. ఇప్పటికే ప్రతిపక్ష పార్టీలు అకాల వర్షాలకు పంటలు దెబ్బతిన్న రైతుల ఆవేదనను అర్థంచేసుకొని ప్రభుత్వం ఇచ్చిన మట ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు.

-ముడుపుగల్‌లో..

మండలంలోని ముడుపుగల్ గ్రామంతోపాటు ఇతర గ్రామాలల్లో మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి నీటిపాలైన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని, రైతులు సాగుచేసిన వరిసాగును కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ భూక్య మురళీనాయక్‌తోపాటు నాయకులు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం తక్షణమే రైతుసాగుచేసిన పంటకు నష్టపరిహారం చెల్లించాలని ఇలాంటి సమయంలో భరోసాగా నిలువాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జెర్రిపోతుల ఉపేందర్, సురుగు రంగయ్య, రైతులు చింతలూరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

------

# ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

కురవి, ఏప్రిల్26, ప్రభాతవార్త



రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎంపిపి గుగులోతు పద్మావతిరవినాయక్ అన్నారు. బుధవారం మండలంలోని అయ్యగారిపల్లి, కందికొండ, సుదనపల్లి, కాంపల్లిపిఎసిఎస్ ఆధ్వర్యంలో చింతపల్లి, రేకులతండా, ఉప్పరిగూడెం, సీరోలు, తాళ్లసంకీస గ్రామాల్లో మొత్తం 10ధాన్యాపు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు ధాన్యపు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందన్నారు. రైతులు దళారుల మాయమాటలు నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని మద్దతుధర పొందాలని సూచించారు. కేసిఆర్ ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, తోట లాలయ్య, దొడ్డ గోవర్ధన్, కొండపల్లి శ్రీదేవి, గార్లపాటి వెంకట్‌రెడ్డి, ముండ్ల రమేష్, గుగులోతు రవినాయక్, తహశీల్దారు విజయ్‌కుమార్, ఎంపిడివో సరస్వతి, గార్లపాటి భరద్వజరెడ్డి, సర్పంచ్ నూతక్కి పద్మానర్సింహరావు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సొసైటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ప్రభాతవార్త



మహిళలు కుట్టుమిషన్ ద్వారా తమకాళ్లమీద తాము నిలబడి ఆర్థికంగా ఎదగాలని డిఆర్‌వో హరికోట్ల రవి అన్నారు. బుధవారం దైవకృప అనాదాశ్రమంలో నిర్వహకుడు లోకేష్ ఆధ్వర్యంలో జరిగిన కుట్టుమిషన్ శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. గత పదిహేనేళ్లుగా సేవే లక్ష్యంగా సాగుతున్న లోకేష్ సేవలను కొనియాడారు. చరిత్రలో గొప్ప మానవతావాదులుగా కీర్తించబడ్డ స్వామి వివేకానంద, మధర్‌థెరిస్సా స్ఫూర్తితో ఎంతోమంది అనాథ పిల్లలను, ఏ ఆదారం లేని వృద్ధులను, వ్యాదిగ్రస్థులను చేరదీసి వారికి సేవలు చేస్తూ భవిష్యత్తుకు భరోసా కల్పించిన మంచి మనిషి లోకేష్ అని అభినందించారు. దైవకృప ఆశ్రమం ద్వారా లేకేష్ సేవలు మరింతగా విస్తరించాలని ఆకాంక్షించారు. అనంతరం కుట్టుమిషన్ శిక్షణ పూర్తిచేసుకున్న మహిళలకు హరికోట్ల రవి చేతుల మీదుగా ధృవపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గొర్రె చిట్టిబాబు, శంతన్ రామరాజు, చుక్క శ్రీనివాస్, శంకర్‌పాల్, సుధాకర్, సామేల్, వెంకట్‌రెడ్డి, జెమ్స్, రవి, ఇమ్మానియెల్, విశ్వేశ్వర్‌రావు, విజయ్, ఇస్టారి, శ్రీనుపాల్, స్వరూప, విజయ, సరిత, అబ్రహామ్, సైదానాయక్, యాకుబ్, సురేష్, డేవిడ్, మోషే తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధుల సభ సక్సస్

మహబూబాబాద్, ఏప్రిల్26, ప్రభాతవార్త



నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధుల సభని విజయవంతం చేసిన నా నియోజకవర్గ ఎంపిపి, జెడ్పిటిసి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డు కౌన్సిలర్‌లు, వార్డు మెంబర్‌లు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలకు, యూత్ నాయకులకు సోషల్‌మీడియా వారియర్స్ కు, అనుబంధ సంఘాల నాయకులకు, బిఆర్ఎస్ కుటుంబ సభ్యులకు ప్రతి ఒక్కరికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని అన్నారు.

## స్వచ్ఛభారత్ మిషన్ వర్క్‌షాప్

మహబూబాబాద్, ఏప్రిల్26, ప్రభాతవార్త



మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ అభిలాషఅభినవ్ ఆధ్వర్యంలో . జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలైన మహబూబాబాద్, మరిపెడ, డోర్నకల్, తొర్రూరుల ఓడిఎఫ్‌ప్లెస్, స్వచ్ఛభారత్ మిషన్ వర్క్‌షాప్ ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ టౌన్ ప్లానింగ్ యాక్ట్ నందలి నియమ నిబంధనలు మేరకు టిఎస్ బిపాస్‌లే అవుట్స్, బిల్డింగ్ అనుమతులు ఆన్‌లైన్ సేవల వివరాలు ఇతర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో జిల్లాలోని మున్సిపల్ కమీషనర్, డిప్యూటి ఇంజనీర్, టిపిఓలు, మున్సిపల్ ఇంజనీర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్య దళారుల చేతిలో మోసపోతున్న మిర్చిరైతు

మహబూబాబాద్, ఏప్రిల్26, ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లాలో మిర్చి కొనుగోళ్లలో మధ్య దళారులు రైతులను మోసం చేస్తున్నారని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ సమాఖ్య జిల్లా అధ్యక్షుడు మట్టూరి నాగేశ్వర్‌రావు ఆరోపించారు. చిల్లర కాంటా వ్యాపారస్థులు చిన్నచిన్న వెయింగ్ మిషన్‌లను ఏర్పాటు చేసుకొని 100కిలోల బస్తాకు 90కిలోలు, 50కిలోల బస్తాకు 45కిలోలు వచ్చే విధంగా మిషన్‌లను ఏర్పాటు చేసుకొని అమాయకులైన రైతులను మోసం చేస్తున్నారు. వీరికి తూనికలు కొలతలు శాఖ లైసెన్స్ ఉండదు. అయినా దర్జాగా బయ్యారం, కురవి, నర్సంపేటరోడ్, కేసముద్రం రోడ్ ఇలా జిల్లాకు నాలుమూలల నుండి ఇరువైపుల చెట్లకింద కాంటాలను పెట్టుకొని వచ్చిపోయే రైతులను ఆపి వారికి మాయమాటలు చెప్పి సరకును కొనుగోలు చేస్తున్నారు. ఇంతా జరుగుతుంటే వ్యవసాయ మార్కెట్ వారు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. వారికి వీరికి ఏలాంటి ఒప్పందాలు ఉన్నాయో అని గుసగుసలాడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు చిల్లర కాంటా వ్యాపారస్థులపై కఠిన చర్యలు తీసుకొని రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

### కిసాన్ కాంగ్రెస్ తెలంగాణ కోఆర్డినేటర్‌గా గుట్టయ్యగౌడ్

మహబూబాబాద్, ఏప్రిల్26, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర కిసాన్‌కాంగ్రెస్ కో ఆర్డినేటర్‌గా పెరుమాండ్ల గుట్టయ్యగౌడ్ నియామకం అయ్యాడు. ఈ సందర్భంగా బుధవారం ఆదివాసి కాంగ్రెస్ వైస్‌చైర్మన్ బెల్లయ్యనాయక్ అయనను సన్మానించాడు. అనంతరం గుట్టయ్యగౌడ్ మాట్లాడుతూ.. పార్టీ అభివృద్ధిలో తనవంతు కృషిచేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## హామాలి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

డోర్నకల్, ఏప్రిల్26, ప్రభాతవార్త

రాష్ట్రంలోని హామాలీ కార్మికులందరికి వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి కార్మికులందరికి సంక్షేమ పథకాలు అమలు చేయాలని దాసరి మల్లేశం ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ నెల 29న హైద్రాబాద్‌లో జరుగనున్న దర్నాను జయప్రదం చేయాలన్నారు. 55సంవత్సరాలు దాటిన హామాలీలందరికి రూ.6వేల పెన్షన్ అందజే యాలని, అన్నిరకాల హామాలీలకు పనిభద్రత, కనీస గుర్తింపు వేతనం, గుర్తింపు కార్డులు, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తనర్సింహ, మల్లయ్య, కొమరయ్య, లింగస్వామి, నర్సింహరావు, వెంకటనారాయణ, అన్వర్, కృష్ణ, షాబీర్, బిక్షం పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రంలో మోసాలకు పాల్పడొద్దు

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్26, ప్రభాతవార్త



రైతు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని జెడ్పిటిసి ప్రియాంక అన్నారు. బుధవారం మల్యాల గ్రామంలో ఐకెపి కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జెడ్పి కోఆప్షన్‌సభ్యులు మహ్మద్ పాషాతో కలసి ప్రారంభించారు. ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు రెండవ సారి అధికారంలోకి వచ్చిన నాటి నుండి అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు రానున్న ఎన్నికల్లో మరోసారి పనిచేసే ప్రభుత్వాన్ని కాపాడుకోవాలని కోరారు. కొనుగోలు కేంద్రాలల్లో రైతులను మోసంచేయకుండా అధికారులు ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం సొసైటి చైర్మన్ నాయిని రంజిత్, మండల వ్యవసాయ అధికారి తిరుపతిరెడ్డి, ఎపిఎం పి.తిలక్, నాయకులు ఆవుల వెంకన్న, తప్పెట్ల వెంకన్న, సిసిలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు గ్రాట్యూటి చెల్లించాలి

మహబూబాబాద్, నెహ్రూసెంటర్, ఏప్రిల్26, ప్రభాతవార్త



సుప్రింకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాట్యూటి చెల్లించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు, యూనియన్ జిల్లా కార్యదర్శి గుగులోతు సరోజలు కోరారు. బుధవారం జిల్లా సంక్షేమ అధికారి వరలక్ష్మికి వినతిపత్రాన్ని అందజేశారు. . దేశవ్యాప్తంగా అంగన్వాడీ ఉద్యోగులకు గ్రాట్యూటిపై 2022ఏప్రిల్ 25న సుప్రింకోర్టు తీర్పు ఇచ్చిందని ఇప్పటి వరకు దాన్ని అమలు చేయలేదన్నారు. దశాబ్దాల తరబడి అంకితభావంతో సేవలం దిస్తున్న అంగన్వాడీ ఉద్యోగులను పదవి విరమణ ప్రయోజనం లేదా రిటైర్మెంట్ పెన్షన్ లేకుండా బలవంతంగా సర్వీసు నుండి తొలగిస్తున్నా రన్నా రు. సుప్రింకోర్టు ఇచ్చిన తీర్పును వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతమ్మ, స్నేహబిందు, దారా సుజాత, మల్లికాంబ, అనురాధ, సరస్వతి, శివకుమారి, శాంతి, పద్మ పాల్గొన్నారు.

## కార్మికుల ఐక్యతను చాటాలి

మరిపెడ, ఏప్రిల్26, ప్రభాతవార్త



మే 1వ తేదీన కార్మికుల ఐక్యతను ప్రపంచానికి చాటాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం మున్సిపాలిటి కేంద్రంలో అబ్దుల్ రషీద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ.. బిఆర్ఎస్ మినీ ప్లీనరీ సమావేశంలో బిఆర్ఎస్ సంక్షేమ పథకాలు పొందిన వారు కారు గుర్తుకే ఓటు వేయాలని లేని పక్షంలో సంక్షేమ పథకాలు తిరిగి వాపసు ఇవ్వాలనడం సరికాదన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల సోమ్మె అని ఏ రాజకీయ పార్టీ సొత్తు కాదన్నారు. ఏ రాజకీయ నాయకుడైనా ప్రజలను మెప్పించి ఓట్లు అడగాలే గాని భయభ్రాంతులకు గురిచేయడం ఏంటని ప్రశ్నించారు. ఈ సమావేశంలో పి.శ్రీనివాస్‌గౌడ్, పొలెపాక వెంకన్న, నారాయణ, వెంకన్న, వీరన్న, అంజి, సైదులు, రమేష్, కార్తీక్, భద్రు, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి

**-ఎస్సై గండ్రాతి సతీష్**



*తొర్రూరు రూరల్,ఏప్రిల్26, ప్రభాతవార్త*

వేసవి సెలవుల నేపథ్యంలో పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని తొర్రూరు ఎస్సై గండ్రాతి సతీష్ అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎండ వేడి నుండి సేద తీరడానికి సరదా కోసం తోటి స్నేహితులతో కలసి సమీపంలోని చెరువులు, కుంటలు, బావుల వద్దకు ఈతకు వెళ్లకుండా చూసుకోవాలన్నారు. ఈత సరదా కోసం వెళ్లిన పిల్లలకు నీటిలో లోతు తెలియక ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని, గతంలో ఈతకు వెళ్లిన విద్యార్థులు ఎంతోమంది ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసు కోవాలని ఎండలు విపరీతంగా పెరిగినందున పిల్లలను ఇంటి నుండి బయటకు పంపించోద్దని కోరారు. మైనర్ పిల్లలకు ద్విచక్ర వాహనాలు చేతికి ఇచ్చి ప్రమాదాలు కొనితెచ్చుకోవద్దని సూచించారు. పట్టుబడితే వాహన యజమానిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాఠశాల తిరిగి ప్రారంభమయ్యే వరకు పిల్లల మేధాశక్తికి ఉపయోగపడేలా సాంకేతిక పరిజ్ఞానంతో పిల్లలకు కాలక్షేపం అయ్యేలా చూడాలని పేర్కొన్నారు.

# కుట్టుమిషన్ శిక్షణలో నైపుణ్యాన్ని పొందాలి

*తొర్రూరు రూరల్, ఏప్రిల్26, ప్రభాతవార్త*

మహిళలు కుట్టుమిషన్ శిక్షణలో నైపుణ్యాన్ని పొందాలని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్‌చైర్మన్ జినుగ సురేందర్‌రెడ్డిలు అన్నారు. బుధవారం రెండో విడత కుట్టుమిషన్ శిక్షణ కార్యక్రమాన్ని పంజా కల్పనతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉచితంగా కుట్టుమిషన్ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరం అన్నారు. శిక్షనలో పాల్గొన్న మహిళలకు ప్రతిరోజు రూ.50తో బోజనం పెట్టడం అభినందనీయం అన్నారు. అందుకు ప్రతి ఒక్కరు కుట్టుమిషన్ శిక్షణ పొందాలని, ఇది ఎంతో లాభదాయకమని అన్నారు. శిక్షణానంతరం ముద్ర స్టాండ్ ఆఫ్ ఇండియాలో భాగంగా 50వేల నుండి అంతకు పైగా పెద్దయూనిట్ నెలకొల్పుకోవడానికి రుణాలు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి మహిళ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, కర్నే నాగజ్యోతినాగరాజ్, గజానంద్, శంకర్, జలీల్, అనిల్, కుర్ర శ్రీనివాస్, విజయ తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

*తొర్రూరు రూరల్, ఏప్రిల్26, ప్రభాతవార్త*



యాసంగి వరి, మొక్కజొన్న తదితర పంటలను రాష్ట్రప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని సిపిఐ(ఎం.ఎల్) ప్రజాపంథ ఉమ్మడి వరంగల్ ఉమ్మడిజిల్లా సహాయకార్యదర్శి కొత్తపల్లి రవి, ఎఐకెఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజంపల్లి వీరన్నలు డిమాండ్ చేశారు. బుధవారం వారు మండలంలోని కొమ్మనపల్లి, నాంచారిమడూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాష్ట్రప్రభుత్వం చెప్పేది ఒకటి చేసేది ఒకటని విమర్శించారు. రైతులు అకాల వర్షాలతో నష్టపోతుంటే పార్టీ వేడుకలలో మునిగి ఉండడం సరికాదన్నారు. గత వారం పది రోజుల నుండి దాన్యంరాశులు పోసుకొని కంటిమీద కునుకులేకుండా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎండి షరీఫ్, లకావత్ బీమా, సురేందర్, పీకు, వెంకన్న, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

*దంతాలపల్లి, ఏప్రిల్26, ప్రభాతవార్త*



రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని జిల్లాపరిషత్ వైస్‌చైర్మన్ నూకల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం పెద్దముప్పారం, వేములపల్లి, ఆగపేట, కుమ్మరికుంట్ల గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాడు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేసిఆర్ ప్రభుత్వ హయాంలో రైతు సంక్షేమం కోసం రైతుబంధుతోపాటు, రైతుభీమా, అకాల వర్షాలతో పంటనష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇలా అనేక రకాలుగా రైతులకు ప్రభుత్వం అందుబాటులో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు హిమబిందు, వసంత, కృష్ణ, ఎంపిటిసి వెంకన్న, గౌతమ్‌రెడ్డి, తండ వెంకన్న, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## నష్టపరిహారం అందించడంలో ప్రభుత్వం విఫలం

*తొర్రూరు రూరల్, ఏప్రిల్26, ప్రభాతవార్త*



వడగాళ్ల వానలతో నష్టపోయిన రైతులకు పంటనష్టపరిహారం అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ టిపిసిసి సభ్యుడు ముత్తినేని సోమేశ్వర్‌రావు విమర్శించారు. బుధవారం డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పంటనష్టపరిహారం ఇస్తానని హామి ఇచ్చి నేటి వరకు కూడా రైతులకు అందజేయకుండా మోసం చేస్తున్నారని ఆరోపించారు. బూటకపు మాటలు చెప్పి రైతులను మోసం చేస్తున్నారని అన్నారు. తాజాగా కురిసిన వర్షాలకు తడిసిన ధన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి మద్ధతుధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. అధికారంలోకి రాగానే రూ.500లకే గ్యాస్, 2లక్షల రుణమాఫి, నిరుద్యోగభృతి, 2లక్షల ఉద్యోగాలు, గిరిజనబంధు ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో కందాడి అచ్చిరెడ్డి, చిత్తలూరి శ్రీనివాస్, సుదర్శన్, బిక్షంగౌడ్,సమ్మయ్య, శ్రీనివాస్, లక్ష్మణ్, దేవెందర్‌నాయక్, శ్రావణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

*తొర్రూరు రూరల్, ఏప్రిల26, ప్రభాతవార్త*



ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకో వాలని ఎంపిపి తూర్పాటి చిన్న అంజయ్య అన్నారు. బుధవారం మండ లంలోని కంఠాయపాలెం, కొమ్మన్నపల్లితండాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సర్పంచ్‌లు నరెడ్ల శ్రీపాల్‌రెడ్డి, పాడ్య రమేష్ నాయక్‌లతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు పండించిన ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, సిఎం కేసీఆర్ రైతుపక్షపాతి అని అన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపిపి శ్యాంసుందర్‌రెడ్డి, షేక్ అంకుస్, ఎంపిటిసి పల్లె దేవమ్మ, రామూర్తి, మంగి, ఉపేందర్, బాసు, జాదు, శ్రీధర్‌రెడ్డి, వెంకటయ్య, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

*ఇనుగుర్తి, ఏప్రిల్26, ప్రభాతవార్త*



మండలంలోని చిన్ననాగారం, చెట్లముప్పారం గ్రామాలలో ఐకెపి ద్వారా వరి కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని మండలంలోని వివిధ గ్రామాల రైతులు అధికారులను కోరారు. ఈ రబి సీజన్‌లో అధిక విస్తీర్ణంలో వరి సాగుచేశారని, యంత్రాల ద్వారా ధాన్యాన్ని సేకరించి కొనుగోలు కేంద్రాల వద్దకు తరలించారు. గత మూడు,నాలుగు రోజుల నుండి అకాల వర్షాలు కురుస్తున్నాయని, రాత్రింబవళ్లు కాపాల కాయాల్సి వస్తున్నా అధికారులేవరు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో ధాన్యం వర్షాలకు తడిసిపోయి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని వాపోతున్నారు. వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని మండలంలోని రైతులు చంద్రయ్య, దర్గయ్య, చంద్రమౌళి, ధర్మయ్య, వెంకన్న తదితరులు కోరుతున్నారు.

## శ్రీరామగిరి ఉప సర్పంచ్‌పై స్టే

*నెల్లికుదురు, ఏప్రిల్26, ప్రభాతవార్త*

మండలంలోని శ్రీరామగిరి గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ గంజి గోవర్ధన్‌పై వార్డు సభ్యులు తొలగించాలని అవిశ్వాసం పెట్టిన క్రమంలో హైకోర్టు ఉన్నతన్యాయస్థానం నుండి ఉపసర్పంచ్ అవిశ్వాసాన్ని వాయిదా వేయాలని స్టే తెచ్చుకున్నట్లు గంజి గోవర్ధన్ తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఉపసర్పంచ్‌గా కొనసాగుతున్న గంజి గోవర్దన్ హైకోర్టును ఆశ్రయించాడు. హైకోర్టు అవిశ్వాసాన్ని రెండు నెలలపాటు నిలిపివేయాలంటూ స్టే ఇచ్చినట్లు తెలిపారు.

## క్యాన్సర్ బాధితురాలికి ఆర్థిక సాయం

*ఇనుగుర్తి, ఏప్రిల్26, ప్రభాతవార్త*



మండలంలోని అయ్యగారిపల్లి గ్రామానికి చెందిన గాజుల పావని క్యాన్సర్‌తో బాధపడుతుండగా వైద్యఖర్చుల నిమిత్తం బుధవారం కేసముద్రం లయన్స్‌క్లబ్ సభ్యుడు మామిడి అశోక్ రూ.10వేల ఆర్థికసాయాన్ని క్లబ్ పాస్ట్ జడ్సి చిర్ర యాకాంతంగౌడ్, చార్టర్ ప్రసిడెంట్ డాక్టర్ కె.చంద్రశేఖర్, కార్యదర్శి లక్కాకుల సత్యనారాయణ చేతుల మీదుగా బాధితురాలికి అందజేశారు. ఈ సందర్భంగా యాకాంతంగౌడ్ మాట్లాడుతూ.. తన వివాహ దినోత్సవం సందర్భంగా బాధితురాలికి రూ.2వేల ఆర్థికసాయం అందజేశారు. ఆపదలో ఉన్నవారిని గుర్తించి ఆర్థికంగా ఆదుకున్న మామిడి అశోక్‌ను అభినందించారు. లయన్స్‌క్లబ్ స్ఫూర్తితో మరింతమంది స్పందించి బాధితురాలికి వైద్య ఖర్చుల కోసం సహాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్లబ్‌ప్రసిడెంట్ బోగోజు నాగేశ్వర్‌రావు, ప్రేమ్‌కుమార్, కరుణాకర్, శ్రీహరి, సతీష్, శంకర్, బాధితులు యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## 28న మండల సర్వసభ్య సమావేశం

*దంతాలపల్లి, ఏప్రిల్26, ప్రభాతవార్త*

ఈ నెల 28న దంతాలపల్లి మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి విజయలక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే రెడ్యానాయక్ హాజరవుతున్నందున మండలంలోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు హాజరు కావాలని కోరారు.

# అకాల వర్షానికి దెబ్బతిన్న పంటల పరిశీలన



గూడూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

రెండు రోజుల పాటు కురిసిన అకాల వర్షాలకు మండలంలో దెబ్బతిన్న పంటలను బిజెపి గిరిజనమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుసేన్‌నాయక్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పంట దెబ్బ తిన్న రైతులను పరామర్శించి మాట్లాడుతూ అకాల వర్షాలకు పంట దెబ్బతిన్న రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని కోరారు. నష్టపరిహారం చెల్లింపుకు హామీలిచ్చి చెల్లింపులో జాప్యం చేయవద్దని కోరారు. ఆయన వెంట మాజీ ఎంపిపి చెల్పూరి వెంకన్నతో పాటు పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

**240 ఎకరాల్లో దెబ్బతిన్న వరి..**

రెండు రోజులు కురిసిన అకాల వర్షాలకు మండలంలోని నాలుగు గ్రామాల్లో 240 ఎకరాల్లో వరి పంట దెబ్బతిన్నదని మండల వ్యవసాయాధికారి రాకేష్ తెలిపారు. తహసిల్దార్ అశోక్‌కుమార్‌తో కలిసి బుధవారం దెబ్బతిన్న వరి క్షేత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 158 మంది రైతులు 240 ఎకరాల్లో సాగు చేస్తున్న వరి పంట అకాల వర్షానికి దెబ్బతిన్నట్లు తమ సర్వేలో వెల్లడైందని తెలిపారు. ఈ వివరాలు ప్రభుత్వానికి అందజేస్తామని ఆయన తెలిపారు.

# మృతురాలి కుటంబాన్ని పరామర్శించిన బెల్లయ్యనాయక్



గూడూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన పబ్బోజు రాములమ్మ ఇటీవల మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను ఎఐసిసి ఆదివాసి వైస్‌చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్, గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్‌లు వేరువేరుగా పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు బియ్యంతో పాటు రూ.12600లు ఆర్థికసాయమందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కత్తి స్వామి, యూత్‌కాంగ్రెస్ నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్, ఎల్‌హెచ్‌పిఎస్ నాయకులు గుగులోతు హరినాయక్, సర్పంచ్ పూనెం యాకయ్య, రామన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ఊడ్చి విఓఎల నిరసన



గూడూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

మండలంలోని ఐకెపి విఓఎలు చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా బుధవారం పట్టణంలోని ప్రధాన రహదారిపై ఊడ్చి తమ నిరసన వ్యక్తం చేసారు. ఈనెల 17 నుండి విఓఎలు చేపట్టిన సమ్మె బుధవారం నాటికి పదవ రోజుకు చేరుకుంది. మండల పరిషత్ కార్యాలయ సమీపంలో ఏర్పాటు చేసుకున్న సమ్మె శిబిరంలో రోజులాగే బుధవారం కూడా విఓఎలు బైఠాయించి నినదించారు. తమ డిమాండ్లతో ఉన్న ప్లకార్డులు ప్రదర్శించారు. అనంతరం సమ్మె శిబిరం నుండి బస్టాండ్ సెంటర్ వరకు ప్రధాన రహదారిని చీపుర్లతో ఊడ్చి నిరసన తెలిపారు. తమ డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. మండలానికి చెందిన విఓఎలు అందరు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విఓఎలను సెర్ప్



## ఉద్యోగులుగా గుర్తించాలి

గంగారం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

ఐకెపి విఓఎలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం చెల్లించాలని విఓఎల ఉద్యోగుల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కె.రాజ్‌కుమార్, ఎం నగేష్‌లు డిమాండ్ చేసారు. ఐకెపి విఓఎలు తమ

## రైతులు జాగ్రత్తలు పాటించాలి



కేసముద్రం, ఏప్రిల్ 26, ప్రభాతార్త

తుఫాన్ రీత్యా రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయాధికారి వెంకన్న కోరారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని పలు గ్రామాలను సందర్శించి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరో రెండు రోజుల పాటు వర్షాలు పడే అవకాశం ఉన్నందున రైతులు తమ పంట ఉత్పత్తులను కోయవద్దని కోరారు. వరిపొలం కోతకు వచ్చి అడ్డం పడితే ఉప్పు ద్రావణాన్ని పైపాటుగా పిచికారి చేస్తే పంటలో మొలకశాతం 20 రోజుల వరకు రాకుండా ఆగుతుందన్నారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను కూడా సందర్శించిన ఎఓ రైతులు తమ వరి కుప్పలపై తాటిపత్రులు కప్పి ధాన్యం తడవకుండా కాపాడుకోవాలన్నారు.

## క్యాన్సర్ బాధితురాలకి సాయం



కేసముద్రం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

మండలంలోని అయ్యగారిపల్లి గ్రామానికి చెందిన గాజుల పావని క్యాన్సర్ వ్యాధితో భాధపడుతుండగా కేసముద్రం లయన్స్‌క్లబ్ సభ్యుడు మామిడి అశోక్ వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10వేలు ఆర్థికసాయమందించి తన ఔదార్యాన్ని ప్రదర్శించాడు. క్లబ్ పూర్వ జెడ్సీ చిర్ర యాకాంతంగౌడ్ కూడా తన పెళ్లిరోజును పురస్కరించుకొని భాధితురాలికి రూ.2వేల సాయమందించారు. లయన్స్‌క్లబ్ వారి స్ఫూర్తితో మరికొంత మంది పావనిని ఆదుకునేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కె.చంద్రశేఖర్, లక్కాకుల సత్యనారాయణ, బోగోజు నాగేశ్వర్‌రావు, బెజ్జం ప్రేమ్‌కుమార్, కరుణాకర్, శ్రీహరి, సతీష్, శంకర్ పాల్గొన్నారు.

## రైతు సంక్షేమం కోసమే కేసీఆర్ కృషి



బచ్చన్నపేట, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :

రైతు సంక్షేమం కోసమే సీఎం కేసీఆర్, జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి కృషి చేస్తున్నారని సాల్వాపూర్ గ్రామసర్పంచ్ కీసర లక్ష్మీ అన్నారు. బుధవారం మండలంలోని సాల్వాపూర్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారిఅవసరాలను గుర్తించి వారు అభివృద్ధి చెందాలన్నదే సీఎం కేసీఆర్ జనగామ ఎమ్మెల్యే యాదగిరిరెడ్డి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ హయాంలో రైతులు అభివృద్ధి చెందారన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ లతశ్రీ తిరుపతిగౌడ్, సీసీ నర్సింహులు, రైతుకమిటీ గ్రామ అధ్యక్షుడు భిక్షపతి, ఉపసర్పంచ్ విజయలక్ష్మీ, గ్రామసంఘం అధ్యక్షురాలు కవిత, వీవోఏ రేణుక, కొనుగోలు కమిటీ సభ్యులు పద్మ, నవనీత, రజిత, లక్ష్మీ, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పోషయ్య, రైతులు, హమాలీ అధ్యక్షుడు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాల అకౌంటెంట్ తొలిగింపు

ఇంచార్జి ఎస్ఓగా హైస్కూల్ హెచ్ఎం స్వరూప

గూడూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న కస్తూర్బా గిరిజన బాలికల గురుకుల విద్యాలంలో నిత్యావసర సరుకులు మాయం చేసిన సంఘటనలో మరో ఉద్యోగిపై అధికారులు వేటు వేసారు. ఇప్పటికే గురుకులం ఇంచార్జి ప్రత్యేకాధికారిగా విధులు నిర్వహిస్తున్న వడ్డెరగూడెం పాఠశాల ఉపాధ్యాయులరాలు మేడ వసంతను విధుల నుండి సస్పెండ్ చేసిన డిఇఓ సంఘటనకు భాధ్యురాలిగా గుర్తించిన గురుకులం అకౌంటెంట్ నీలను విధుల నుండి టరిమ్నేషన్ చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసారు. ఈనెల 24న గురుకులం చివరి పనిదినం నాడు గురుకులం నుండి బియ్యం, పప్పు, పంచదార వంటి నిత్యావసర సరుకులను టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బంది అక్రమంగా తీసుకువెళ్లిన వ్యవహారంపై జిల్లా విద్యాధికారికి గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో పాటు ఈ వ్యవహారం సోషల్ మీడియాలో, పత్రికలలో రావడంతో స్పందించిన డిఇఓ విచారణకు ఆదేశించారు. ఈ క్రమంలో ఈనెల 25న గురుకులాన్ని సందర్శించిన ఎమ్మీఓ శ్రీదేవి, జిసిడిఓ విజయకుమారి, కాంపెల్లక్స్ హెచ్ఎం కాంతారావులు విచారణ చేపట్టారు. ఆ సమయంలో గురుకులం అకౌంటెంట్ నీల స్టాకు రిజిష్టర్లు గురుకులంలో కాకుండా ఇంటి వద్ద ఉంచినట్లుగా గుర్తించిన అధికారులు ఈ విశయాన్ని తమ విచారణ నివేదికలో పేర్కొన్నట్లు తెలిసింది. సరుకుల మాయం ఆరోపణల నేపథ్యంలో గురుకులం ఇంచార్జి ఎస్ఓను విచారణ జరుగుతున్న సమయంలోనే సస్పెండ్ చేస్తూ డిఇఓ ఉత్తర్వులు జారీ చేసిన విశయం తెలిసిందే. కాగా ఆ స్థానంలో గూడూరు బాలికల హైస్కూల్ హెచ్ఎం స్వరూపను నియమిస్తూ వెంటనే చార్జ్ హ్యాండోవర్ చేసుకోవాల్సిందిగా డిఇఓ రామారావు ఉత్తర్వులు జారీ చేసారు. విచారణ నివేదిక అందుకున్న అనంతరం అకౌంటెంట్ నీలను కూడా విధుల నుండి తొలిగిస్తూ డిఇఓ ఉత్తర్వులు జారీ చేసినట్లు కాంప్లెక్స్ హెచ్ఎం కాంతారావు తెలిపారు.

## పదో వార్డులో కంటివెలుగు ప్రారంభం



నర్సంపేట, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

పట్టణంలోని పదో వార్డులో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు వార్డు కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ పోచమ్మ ఆలయం దగ్గర కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరు కంటివెలుగు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని చికిత్స పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు, ఆశా వర్కర్లు, సిఎలు, మున్సిపల్ అధికారులు, పదో వార్డు ప్రజలు ఎదురబోయిన రామస్వామి, మామిడాల బిక్షపతి, వల్లాల జనార్ధన్, వలుస సత్యనారాయణ, నాగిశెట్టి ప్రవీణ్, శేర్ల శ్రీనివాస్, దోర్నాల రవి, వస్తం కృష్ణ, కటకం లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రెడ్యాకు వయస్సు పెరుగుతున్న కొద్ది జ్ఞానం నశిస్తున్నది

## మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతుండు... రెడ్యాపై విరుచుకుపడిన బెల్లయ్యనాయక్



ప్రభాతవార్తప్రతినిధి, మహబూబాబాద్

డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ మతిస్థిమితం కోల్పోయి ఏమి మాట్లాడుతుండో అయనకే అర్ధం కావడం లేదని వయస్సు పెరిగినా కొద్ది రెడ్యాకు జ్ఞానం నశించి ఇష్టంవచ్చినట్లు పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని విమర్శిస్తున్నాడని రెడ్యాఒళ్లు దగ్గరపెట్టుకుని మాట్లాడాలని అదివాసి కాంగ్రెస్ జాతీయ ఉపాద్యక్షుడు బెల్లయ్యనాయక్ హెచ్చరించాడు. బుదవారం జిల్లాకేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలోఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ రెడ్యాఅంటే గౌరం ఉందని కాని పరిది దాటితన ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడితే ప్రజలు సహించరని కాంగ్రెస్ బి ఫాం మీద గెలిచి రాజీనామా చెయ్యకుండా అదికారం లేకుండా ఉండలేని నీవు బిఆర్‌ఎస్‌లోకి పోయినప్పుడు సిగ్గు అనిపించలేదా అని ప్రశ్నించాడు. అదికారం లేకపోతే ఉండలేని నీవు రేవంత్‌రెడ్డినా విమర్శించేది అదికారంలో ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజల పక్షంగా ఉండి కోట్లాడుతున్నాడు కాని నీవు కాంగ్రెస్‌లో గెలిచి అదికారం కోసం వేరేపార్టీకి జెంప్ అయిన చరిత్ర నీది .నీకాళ్లను ఎవ్వరో గుంజాల్సి న అవరం లేదని చెరోపక్క కొడుకుబిడ్డనే గుంజాతారని అన్నారు. తాము గతంలో చేసిన అరోపణలకు కట్టుబడి ఉన్నామని భూముల విషయంలో నీ బిడ్డ కవిత కట్టుకున్న ఇంటిలో ప్రభుత్వ భూమి ఉందని ఇప్పటికి చెబుతున్నాం నిరూపించడానికి కట్టుబడి ఉన్నాం. బినామి వ్యాపారాలు చేస్తున్నది నిజం కాదా, గిరిజన నాయకుడిగా ఎదిగిన నీవు తండాలను పంచాయితీలుగా కాకుండా ఫైల్‌ను పెట్టకుండా అపినది నీవుకాదా.. అని ప్రశ్నించాడు. చివరికి నీ గురువైన సురేందర్‌రెడ్డికి కూడా పంగనామాలు పెట్టినది నిజంకాదా ..నీ నియోజకవర్గంలో ఒక్క గిరిజన నాయకుడినైనా ఎదగనిచ్చావా.. అత్మీయ సమ్మెళనాలపేరుతో కార్యకర్తలను మరోసారి మభ్యపెట్టడం కోసమే, డబుల్‌బెడ్‌రూంలు ఇచ్చారా. పేదోడికిజాగా ఇచ్చారా.. నిరుద్యోగభృతి ఇచ్చారా అని అడిగారు. ఏమైనా కమిషన్ల కోసమే 100రూపాయలది రెండువందలు చెయ్యడం కాళేశ్వరం 40లక్షలు అని చెప్పి లక్షా 20వేల కోట్లు చేసి దండు కున్నారని దోపిడి చెయ్యడమే ఏకైక మార్గంగా ఈ ప్రభుత్వం ఎంచుకుందని అన్నారు .తెలంగాణాలో గెలిచే పరిస్థితి లేకనే మహరాష్ట్రకు పారిపోయ్యాడని అన్నారు. రెడ్యానాయక్ ఒళ్లు దగ్గరపెట్టుకుని మాట్లాడాలని అదుపు తప్పి మాట్లాడితే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో మాజీ జడ్‌పిటీసీలు జిన్నారెడ్డి వెంటేశ్వర్లు, హెచ్ వెంటేశ్వర్లు, ఎస్టీసెల్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి వెంకట్‌నాయక్, యంపిటిసిల పోరం రాష్ట్ర ప్రదానకార్యదర్శి పెరుమాండ్ల గుట్టయ్య, ఐఎన్‌టియుసి జిల్లా అద్యక్షులు వెన్నమల్ల వెంకటస్వామి, ఒబిసి టౌన్ అధ్యక్షుడు లింగాల వీరభద్రం, తేజావత్ శంకర్‌నాయక్, గుగులోత్ నరేష్, కొత్త యుగేందర్ గాడిపెల్లి వెంకన్న, మైనార్టీ నాయకులు యాకూబ్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు చెన్నూరి విజయలక్ష్మి, వార్డుకౌన్సిలర్లు పోతురాజు రాజు, జగన్, శ్రీను, రవి తదితరులు పాల్గోన్నారు.

### ముస్లిం రిజర్వేషన్‌కు వ్యతిరేకమా.. అనుకూలమా చెప్పాలి

హోంమి నిష్టర్ బిజెపి నేత అమిత్ షా ముస్లీం రిజర్వేషన్‌ను రద్దుచేస్తామని చెప్పాడని దీనికి ఈటెల రాజేందర్ విశ్వేశ్వర రెడ్డి మాజీమంత్రి చంద్రశేఖర్‌లు తమ అబిప్రాయంలను చెప్పాలని మీరు రిజర్వేషన్‌కు వ్యతిరేకమా, అనుకులమా అనేది ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందని అదివాసి కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షులు బెల్లయ్యనాయక్ డిమాండ్ చేశాడు.

# ఎన్నికల కమిషన్ నిబంధనలు పకడ్బందీగా పాటించాలి

## పొరపాట్లు లేకుండా పకడ్బందీగా ఓటరుజాబితా

## వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :


ఎన్నికల కమిషన్ నిబంధనలు పకడ్బందీగా పాటిస్తూ సకాలంలో నిర్దేశిత ఎన్నికల పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య తెలిపారు. బుధవారం హైదరాబాద్ నుంచి ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి టి. రవికిరణ్‌తో కలిసి జిల్లా కలెక్టర్‌లతో ఓటరు జాబితాలో ఎఫ్ఎల్‌సీ పీఈటీ తొలగింపు ఓటరు ఎపిక్ కార్డుల జారీ తదితర అంశాలపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య సమీకృత వీడియో కాన్ఫరెన్స్ హాల్‌నుంచి పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాలకు రిటర్నింగ్ అధికారులను నియమించేందుకు ప్రతిపాదనలు ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం నిర్దేశించిన నమూనాలో మూడురోజులలో పంపాలని ఆయన తెలిపారు. జూన్ మాసంలో ఈవీఎం, వీవీప్యాట్ల ఎఫ్ఎల్‌సీ నిర్వహించాలని, రాజకీయపార్టీలకు ముందస్తు సమాచారం అందించి వీడియో రికార్డింగ్ నిర్వహిస్తూ ఎఫ్ఎల్‌సీ పూర్తిచేయాలని అన్నారు. ఎఫ్ఎల్‌సీ నిర్వహణ అవసరమైన సామాగ్రిని తీసుకునేందుకు ప్రతి జిల్లా నుంచి నోడల్ అధికారిని నియమించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణకోసం ఉద్యోగులకు సిబ్బంది శిక్షణ అందించేందుకు రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి మాస్టర్ ట్రయినర్ల నియామక ప్రతిపాదనలు ఏప్రిల్ నెలాఖరు వరకు అందించాలని అన్నారు. ఫోటో సిమిలర్ ఎంట్రీ కింద తొలగించిన ఓట్ల వివరాలు, ఓటరు జాబితా నుంచి తొలగించిన ఓట్ల వివరాలు మరోసారి పరిశీలన పురోగతిపై జిల్లాల వారిగా ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ప్రతీ అసెంబ్లీనియోజకవర్గం పరిధిలో ప్రతివారం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నఇర్వహించి మినెట్స్‌ను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆయన సూచించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ఏప్రిల్ ఒకటి నాటికి 18సంవత్సరాలు నిండిన వారికి ఓటుహక్కు కల్పిస్తూ సప్లిమెంటరీ ఓటరు జాబితా విడుదల చేయాలని, జిల్లాలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి ఓటరుగా నమోదు చేయాలని ఆయన తెలిపారు. జిల్లాలో గత అనుభవాలుదృష్టిలో ఉంచుకుని ఓటింగ్ తక్కువ నమోదైన ప్రాంతాల్లో ఓటరు ప్రాముఖ్యత కార్యక్రమాలను వినూత్నంగా నిర్వహించేందుకు ప్రణాళిక తయారు చేసుకోవాలని, జిల్లాలో పట్టణ ప్రాంతాల్లో స్వీప్ యాక్టివిటిస్ కోసం ప్రత్యేక శ్రద్ద వహించాలని ఆయన అన్నారు. స్వీప్ యాక్టివిటిస్ నిర్వహణకోసం ప్రత్యేకంగా నోడల్ అధికారి నియామకం చేయాలని ఆయన తెలిపారు. ఎన్నికల సమయంలో ఎన్నికల వ్యవస్థపై అనుమానాలు సృష్టించే విధంగా సామాజిక మాధ్యమాల్లో వచ్చే తప్పుడు ప్రచారాలు సకాలంలో తిప్పికొట్టే విధంగా జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో సోషల్ మీడియా బృందాలను నియమించాలన్నారు. గరుడ యాప్‌లో ప్రతి బూత్‌స్థాయి అధికారి తప్పనిసరిగా లాగిన్ అయ్యేలా ఈఆర్‌ఓలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 7.6లక్షల ఇండ్లలో 6కంటే ఎక్కువ ఓటర్లు ఉన్నారని, బూత్‌స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి మరోసారి తనిఖీ చేయాలని తెలిపారు. వీడియో సమావేశం అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య జాబితాపై పలుసూచనలు చేశారు. వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఈఆర్‌ఓఎస్ క్రిష్ణవేణి, మన్సూరి, ఎన్నికల పర్యవేక్షకులు గంగాభవాని, ఎన్నికల డీటీ శంకర్ పాల్గొన్నారు.

# ఎన్నికల కమీషన్ నిబంధనలు పకడ్బందీగా పాటించాలి

## మేడారం పనులపై ఎస్టిమేషన్‌లు రూపొందించాలి

## పాఠశాలల్లో ఎంఓఎంబి పనులు వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య



ములుగు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :

ఎన్నికల కమీషన్ నిబంధనలు పకడ్బందీగా పాటిస్తూ సకాలంలో నిర్దేశిత పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అనా న్నరు. హైదరాబాద్ నుండి ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి టి. రవికిరణ్ తో కలిసి జిల్లా కలెక్టర్ లతో ఓటర్ జాబితా లో ఎఫ్.ఎల్.సి, పీ.ఈ.టీ తొలగింపు, ఓటర్ ఎపిక్ కార్డుల జారీ తదితర అంశాలపై నిర వ్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ములుగు నుండి పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాలకు రిటర్నింగ్ అధికారులను నియమించేందుకు ప్రతిపాదనలను ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం, నిర్దేశించిన నమూనాలో మూడు రోజులలో పంపాలని ఆయన తెలిపారు. జూన్ మాసంలో ఈవిఎం, వివి ప్యాట్లు, ఎఫ్.ఎల్. సి నిర్వహించాలని, రాజకీయ పార్టీలకు ముందస్తూ సమాచారం అందించి వీడియో రికార్డింగ్ నిర్వహిస్తూ ఎఫ్.ఎల్.సి పూర్తి చేయాలని అన్నారు. ఎఫ్.ఎల్.సి నిర్వహణకు అవసరమైన సామాగ్రిని తీసుకునేందుకు ప్రతి జిల్లా నుండి నోడల్ అధికారిని నియమించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కోసం ఉద్యోగులకు, సిబ్బంది శిక్షణ అందించేందుకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి మాస్టర్ ట్రయినర్‌ల నియామక ప్రతిపాదనలు ఏప్రిల్ నెలాఖరు వరకు అందించాలని అన్నారు.

ఫొటో సిమిలర్ ఎంట్రీ కింద తొలగించిన ఓట్ల వివరాలు, ఓటరు జాబితా నుండి తొలగించిన ఓట్ల వివరాలు మరోసారి పరిశీలన పురోగతిపై జిల్లాల వారీగా ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ప్రతి వారం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహించి, మినెట్స్ ను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆయన సూచించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల ప్రకారం ఏప్రిల్ ఒకటి నాటికి 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు కల్పిస్తూ సప్లిమెంటరీ ఓటరు జాబితా విడుదల చేయాలని, జిల్లాలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి ఓటరుగా నమోదు చేయాలని ఆయన తెలిపారు. జిల్లాలో గత అనుభవాలు దృష్టిలో ఉంచుకొని ఓటింగ్ తక్కువ నమోదయిన ప్రాంతాల్లో ఓటరు ప్రాముఖ్యత కార్యక్రమాలను వినూత్నంగా నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు. స్వీప్ యాక్టివిటిస్ నిర్వహణ కోసం ప్రత్యేకంగా నోడల్ అధికారిని నియమించాలని ఆయన తెలిపారు. ఎన్నికల సమయంలో ఎన్నికల వ్యవస్థపై అనుమానాలు సృష్టించే విధంగా సమాజిక మాధ్యమాల్లో వచ్చే తప్పుడు ప్రచారాలు సకాలంలో తిప్పికొట్టే విధంగా జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో సోషల్ మీడియా బృందాలను నియమించాలని అన్నారు. గరుడ యాప్ లో ప్రతి బూత్ స్థాయి అధికారి తప్పనిసరిగా లాగిన్ అయ్యేలా ఈ.ఆర్.ఓ లు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా 7.6 లక్షల ఇండ్లలో 6 కంటే ఎక్కువ ఓటర్లు ఉన్నారని, బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి మరోసారి తనిఖీ చేయాలని తెలిపారు. కాగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి శుక్రవారం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహించి ఓటరు జాబితాలో వచ్చే మార్పులు, ఎన్నికల కమీషన్ సూచనలు వివరించాలని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో సమావేశంలో డి.ఆర్.ఓ రమాదేవి, ఎలక్షన్ సెల్ డి.టి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

### పాఠశాలల్లో ఎంఓఎంబి పనులు వేగవంతం చేయాలి

జిల్లాలో మన ఊరు మన బడి పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య సంబంధిత అధికారులకు తెలిపారు. జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఐటిడిఏ పీఓ అంకిత్ లతో కలిసి ఎంఓఎంబి పనులపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. గ్రీన్ చార్ట్ బోర్డు పూర్తి చేసుకున్న పాఠశాల భవనాలు పెయింటింగ్ పూర్తి చేసుకున్న పాఠశాలల్లో ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో డీఈఓ జి. పాణిని, ట్రైబల్ వెల్ఫేర్ హేమలత, పీ.ఆర్ ఈ.ఈ దిలీప్, ఈడిఎం దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

### మేడారం అభివృద్ధి పనులపై ఎస్టిమేషన్‌లు రూపొందించాలి

మేడారం అభివృద్ధి పనులపై ముందస్తూ ఎస్టిమేషన్ లు రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఐటిడిఏ పీఓ అంకిత్ కలిసి ట్రైబల్ వెల్ఫేర్, వైద్య ఆరోగ్యశాఖ, పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ, ఇరిగేషన్, పోలీస్, ఆర్టీసీ, ఆర్ అండ్ బి సంబంధిత శాఖల అధికారులతో బుధవారం సమీక్షించారు. 2024 సంవత్సరంలో జరిగే జాతర అభివృద్ధి కార్యకలాపాలు పనులపై ముందస్తు ప్రతిపాదనలు రూపొందించాలని ఆయన ఆదేశించారు. ఆర్ అండ్ బి శాఖ ద్వారా మంజూరైన రోడ్ల పనులు పెండింగ్‌లో లేకుండా పూర్తి చేయాలని అన్నారు. పీఆర్ శాఖ ద్వారా మంజూరైన రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కొత్త పనులకు ప్రతిపాదనలు పంచాలని అన్నారు. జాతర సమయంలో త్రాగునీరు సమస్యలు తలెత్తకుండా ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ద్వారా నూతన ఓహెచ్ఆర్సీ పైప్ లైన్‌లకు ప్రతిపాదనలు పంపించాలని తెలిపారు.





